ప్రజాశక్తి

బుధవారం 8 మే 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా





బీభత్సం



గుడ్లవల్లేరులో రోడ్డుపై విరిగిపడిన చెట్టు

నీటమునిగిన బందరు

గుడివాడలో విరిగిపడిన చెట్లు

- భారీ వర్షం, ఈదురుగాలులతో తీవ్ర నష్టం
- రోడ్లు జలమయం ● స్తంభించిన ట్రాఫిక్
- నేలకొరిగిన వృక్షాలు, విద్యుత్ స్తంభాలు
- ఎ.కొండూరు ప్రాంతంలో వడగండ్లు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, విజయవాడ, గుడివాడ

కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో మంగళవారం భారీ వర్షం కురిసింది. బలంగా వీచిన ఈదురుగాలులతో వృక్షాలు నేలవాలాయి. ముఖ్యంగా కృష్ణాజిల్లాలో కురిసిన వర్షానికి రోడ్లు జలమయయ్యాయి. భారీ వక్షాలు నేలకొరిగాయి. ముందుగా ఆకాశంలో నల్లటి మబ్బులు కమ్ముకున్నాయి. ఆ తర్వాత కొద్దిసేపు చల్లటి ఈదురు గాలులు బలంగా వీచాయి. దీంతో ఒక్కసారిగా వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. అనంతరం ఉరుములు మెరుపులతో కూడిన భారీ (మిగతా 2లో)

వానలో తేలిన బందరు అభివృద్ధి !

- రహదారులు జలమయంపై సోషల్ మీడియాలో వైసిపి, టిడిపి పరస్పర ఆరోపణలు
- 16 ఏళ్లుగా అసంపూర్తిగానే డ్రైన్ల నిర్మాణం

ప్రజాశక్తి-కృష్ణా ప్రతినిధి: "బందరు అభివృద్ధికి ఎంతో చేశాం. ఈ ఎన్నికల్లో మమ్మల్ని గెలిపిస్తే ఇంకెంతో చేస్తాం" అంటూ ఎన్నికల ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్న వైసిపి, టిడిపి నేతల బండారాన్ని వర్షం బట్టబయలు చేసింది. మండు వేసవిలో కురిసిన వర్షానికే బందరు రహదారులన్నీ జలమయమయ్యాయి. ఈనేపథ్యంలోనే అధికార వైసిపి, గతంలో అధికారం చెలాయించిన టిడిపి అభ్యర్థుల అనుచరులు బందరు ముంపు సమస్యపై సోషల్ మీడియా వేదికగా పరస్పరం ఆరోపణలకు దిగారు. గత ఐదేళ్లలో బందరులో జరిగిన అభివృద్ధికి ముంపు అడ్డంపడుతోందని టిడిపి అభ్యర్థి కొల్లు రవీంద్ర అనుచరులు వాట్సప్ గ్రూపుల్లో తొలుత పోస్టులు పెట్టారు. దీనికి కౌంటర్‌గా అంతకు ముందు మీ హయాంలో ఏమి చేశారని సిట్టింగ్ వైసిపి ఎంఎల్‌ఎ పేర్ని నాని అనుచరులు పోస్టులు పెట్టుకున్నారు. బందరులో 16 ఏళ్ల క్రితం డ్రైన్ల నిర్మాణం (మిగతా 2లో)

అమరావతిపై చదరంగం

మోడీ స్పందిస్తారా !

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

సుదీర్ఘకాలం తర్వాత బుధవారం విజయవాడ వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ తన ఎన్నికల ప్రచార సభలో రాజధాని అమరావతిపై స్పందిస్తారా లేదా అన్న అంశంపై ఈ ప్రాంత వాసుల్లో చర్చ జరుగుతోంది. రాజధాని అమరావతి నిర్మాణానికి తుళ్లూరు మండలం ఉద్దండ్రాయునిపాలెం గ్రామంలో 2015 అక్టోబరు 22న ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా జరిగిన సభలో అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా నిర్మిస్తామని మోడీ ప్రజలకు హామీ ఇచ్చారు. అయితే అదేరోజు నిధులపరంగా ఎటువంటి హామీ ఇవ్వలేదు. రాజధాని నిర్మాణానికి కేవలం రూ.1500 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారు. ఈనిధులతో అప్పటి సిఎం చంద్రబాబు నాయుడు తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ భవనాలు మాత్రమే నిర్మించారు. ఇంతకు మించి నిధులు ఇవ్వడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ససేమిరా అంది. దాదాపు లక్ష కోట్ల అంచనాలతో అప్పటి టిడిపి ప్రభుత్వం రాజధాని నిర్మాణంపై ప్రణాళికలు రూపొందించింది. ఇవ్వన్నీ కార్యరూపం దాల్చలేదు. నవ నగరాలు ఏర్పాటు చేస్తామని టిడిపి ప్రభుత్వం ప్రకటించింది. ఆ పేరుతో వేల ఎకరాలను రైతుల వద్ద నుండి తీసుకున్నారు. రాజధాని నిర్మాణానికి 34 వేల ఎకరాల భూములను రైతులు ఇచ్చారు. కానీ వారికి ఇంత వరకు రిటర్నబుల్ ప్లాట్లు దక్కలేదు. కాగితాల్లోనే ఈ ప్లాట్లు ఇచ్చినా అభివృద్ధి చేసి ప్లాట్లు అప్పగించలేదు. ఎపి సిఆర్‌డిఎ చట్టం ప్రకారం మొదటి మూడేళ్లలోనే రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు అప్పగించాల్సి ఉన్నా టిడిపి హయంలో ఈ ప్రక్రియ పూర్తి కాలేదు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాతనైనా ఈ ప్రక్రియ కొనసాగుతుందని రైతులు ఆశించారు. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి అభివృద్ధి ఆగిపోయింది. 2019 డిసెంబరు 17న అసెంబ్లీలో సిఎం జగన్ మూడు రాజధానుల బిల్లు ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు నాలుగున్నరేళ్లపాటు మూడు రాజధానులకు వ్యతిరేకంగా, ఏకైక రాజధానిగా అమరావతి కొనసాగించాలని కోరుతూ రైతులు 1600 రోజులపాటు సుదీర్ఘకాలం ఉద్యమం నిర్వహించారు. రెండుసార్లు పాదయాత్రలు చేశారు. ఈ ఉద్యమాన్ని ఢిల్లీ వీధుల వరకు తీసుకువెళ్లారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు అమరావతినే ఏకైక రాజధానిగా కొనసాగించాలని స్పష్టం చేశాయి. వైసిపి మాత్రం మూడు రాజధానుల నినాదం కొనసాగిస్తోంది. ప్రస్తుత ఎన్నికల్లో వైసిపి గెలిస్తే మూడు రాజధానులు ఏర్పాటు చేస్తామని, తన ప్రమాణ స్వీకారం విశాఖలోనే జరుగుతుందని సిఎం జగన్ ఇప్పటికే ప్రకటించారు. ఈమేరకు మేనిఫెస్టోలో కూడా ప్రస్తావించారు. రైతుల (మిగతా 2లో)



శంకుస్థాపన కార్యక్రమంలో ప్రధాని మోడీ, చంద్రబాబు (పాతచిత్రం)

నేడు రోడ్ షో

5 వేల మందితో భారీ బందోబస్తు

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం విజయవాడలో రోడ్ షో నిర్వహించనున్నారు. సాయంత్రం 6.25 గంటలకు ఆయన విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుండి రోడ్డు మార్గాన విజయవాడ వస్తారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు విజయవాడలో జరిగే రోడ్ షోలో పాల్గొంటారు. అనంతరం తిరిగి విమానాశ్రయం చేరుకొని ఢిల్లీకి బయల్దేరి వెళతారు. ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో అధికారులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ పిహెచ్‌డి.రామకృష్ణ మంగళవారం నగరంలో పర్యటించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఆంధ్రా లయోలా కళాశాల స్టేడియంలో బందోబస్త్ విధులు నిర్వహించడానికి వచ్చిన సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సిపి రామకృష్ణ మాట్లాడుతూ ఆరుగురు ఐపిఎస్ అధికారుల నేతత్వంలో ఏడుగురు డిసిపిలు, ఎస్‌పిలు, 22 మంది ఎడిసిపిలు, 50 మంది ఎసిపిలు, 136 మంది సిఐలు, 250 మంది ఎస్‌ఐలు, సిబ్బందితో కలిపి మొత్తం 5 వేల మంది లా ఆర్డర్, ఎఆర్, ఎపిఎస్‌పి, పారామిలటరీ బలగాలతో కట్టుదిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజిపి కె.వి.మోహన్ రావు, డిఐజి గోపీనాథ్ జెట్టి, ఎఐజి ఎం.రవీంద్రనాథ్ బాబు, వకుల్ జిందాల్, మల్లికా గార్గ్, ఏ.ఆర్.దామోదర్, డిసిపిలు కె.శ్రీనివాసరావు , అధిరాజ్ సింగ్ రాణా, ఎబిటిఎస్.ఉదయరాణి, కరిముల్లా షరీఫ్, కె.చక్రవర్తి, టి.హరికష్ణ, బి.రామకష్ణ, ఎడిసిపిలు, ఎపిసిలు, సిఐలు తదితరులు పాల్గొన్నారు.



ఆయన అవినీతి చిట్టాను 'వెల'కట్టలేం !!



- బినామీల పేరుతో దోపిడీ ... కథనం మధ్య పేజీలో
- యథేచ్ఛగా స్థలాల కబ్జా
- భవనాల అనుమతులకు లంచాలు
- గుడిని, గుడిలోని లింగాన్నీ మింగిన వైనం

నేడు ఇండియా వేదిక సభ



- గన్నవరం రానున్న ఏచూరి
- వెంకటేశ్వర థియేటర్ నుండి ర్యాలీ

ప్రజాశక్తి-గన్నవరం: కృష్ణాజిల్లా గన్నవరం మండలం దావాజీగూడెం పామర్తినగర్‌లోని ఎస్‌విఆర్ కళ్యాణ మండపంలో బుధవారం ఉదయం 10 గంటలకు ఇండియా వేదిక బలపరచిన సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మచిలీపట్నం ఎంపి అభ్యర్థి గొల్లు కృష్ణ, కృష్ణాజిల్లాలోని వేదిక అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సభ జరుగుతుందని ఎన్నికల సమన్వయ కమిటీ తెలిపింది. ఈసభలో సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పాల్గొంటారని తెలిపింది. ముందుగా అనుకున్న ప్రకారం సాయంత్రం 4 గంటలకు పాత అప్సర హాల్ స్థలంలో కాకుండా వేదిక, సమయంలో మార్పు చేసినట్లు తెలిపింది. అదే రోజున ప్రధాని పర్యటన నేపథ్యంలో ఈ మార్పు చేయాల్సి వచ్చినట్లు తెలిపింది. ఈమార్పును సిపిఎం, ఇండియా వేదిక కార్యకర్తలు, (మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి

నేడు ఇండియా వేదిక సభ

శ్రేయోభిలాషులు, ప్రజలు గమనించి ఏచూరి సభను జయప్రదం చేయాలని కోరింది.

సభ ఏర్పాట్లు పూర్తి

దావాజీగూడెం ఎస్‌విఆర్ కళ్యాణ మండపంలో జరిగే సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. కళ్యాణ మండపాన్ని ఎర్రజెండాలతో అలంకరణ చేశారు. సభను విజయవంతం చేయడానికి నియోజకవర్గంలోని ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్, గన్నవరం మండలాల నుంచి ఇండియా వేదిక నాయకులు, కార్యకర్తలను పెద్దఎత్తున తరలిరానున్నారు. ఈ సందర్భంగా గన్నవరం వెంకటేశ్వర థియేటర్ సెంటర్ నుంచి దావాజీగూడెంలోని సభా ప్రాంగణం వరకు ర్యాలీ నిర్వహిస్తారు. సిపిఎం అగ్రనేత సీతారాం ఏచూరి తొలిసారి గన్నవరం వస్తున్న తరుణంలో పార్టీ నాయకత్వం ఘనంగా స్వాగతం పలకనుంది. సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రజా నాట్యమండలి కళాకారులు ప్రత్యేక ప్రదర్శనలకు సిద్ధమవుతున్నారు.

అమరావతిపై చదరంగం

ఉద్యమాన్ని భేఖాతరు చేస్తూ వైసిపి తన మేనిఫెస్టోలో మూడు రాజధానుల అంశానికి ప్రాధాన్యత ఇచ్చింది. మూడు రాజధానుల అంశంపై గత నాలుగున్నరేళ్లుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని అవలంభిస్తూ వచ్చింది. ఓ వైపు రాజధాని అమరావతికి అనుకూలమేనని బిజెపి నాయకులు చెబుతుండగా, మరోవైపు కేంద్ర ప్రభుత్వం మాత్రం న్యాయస్థానాల్లో అందుకు భిన్నంగా అఫిడవిట్లు దాఖలు చేసింది. రాజధాని అంశం ఆ రాష్ట్రానికి సంబంధించిందని హైకోర్టు, సుప్రీంకోర్టులకు కేంద్ర హోం శాఖ తెలిపింది. దీంతో వైసిపి ప్రభుత్వం మూడు రాజధానులపై మరింత మొండిగా ముందుకు వెళ్లింది. ప్రధాని శంకుస్థాపన చేసిన రాజధానిని పూర్తి చేయాలన్న సంకల్పం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ పెద్దలకూ లేకుండాపోయింది. అలాగే ప్రధాని హామీ ఇచ్చినట్లు ప్రపంచ స్థాయి కాదు కదా కనీసం సాధారణ స్థాయి రాజధాని నిర్మాణం కూడా జరగలేదు. దీంతో రాజధాని అమరావతి శిథిలావస్థకు చేరుకుంటున్న అసంపూర్తి భవనాలతో ఆ ప్రాంతం శ్మశానాన్ని తలపిస్తోంది. ఇందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాని మోడీ ప్రధాన బాధ్యత వహించాల్సి ఉంటుంది. తెలంగాణ ఎన్నికలకు ముందు అమరావతిలోని రాజధాని గ్రామాల్లో బిజెపి పాదయాత్ర చేసి హైదరాబాద్‌లో సెటిలర్స్ ఓట్ల కోసం ఎత్తుగడ వేసింది. కానీ తెలంగాణాలో కూడా ఆశించిన ఫలితాలు పొందలేకపోయింది. రాజధాని అంశంపై కేంద్ర ప్రభుత్వం... వైసిపి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించడంపై అమరావతి రైతులు అసంతృప్తితో ఉన్నారు. ఇంత జరిగినా టిడిపి, జనసేన పార్టీలు ప్రస్తుత ఎన్నికల్లో మళ్లీ బిజెపితో పొత్తుపెట్టుకోవడాన్ని రాష్ట్ర ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో విజయవాడ వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ అమరావతికి అనుకూలంగా ప్రకటన వస్తుందా రాదా అని రాజధాని ప్రాంత ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-పెదపారుపూడి: దోసపాడు, తంబలంపాడు, గురువిందగుంట, భూషణగూళ్ళ గ్రామాల్లోని ఇతర పార్టీల కార్యకర్తలను మాజీ మంత్రి, నూజివీడు నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన పార్టీల కూటమి అభ్యర్థి కొలుసు పార్థసారథి, ఆ పార్టీ పామర్రు నియోజకవర్గ అభ్యర్థి వర్ల కుమార్ రాజాలు టిడిపి కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వీరంకి గురుమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు పాల్గొన్నారు.

దేవాదాయ ధర్మాదాయ శాఖ,

ఉయ్యూరు గ్రూపు దేవాలయములు

ఉయ్యూరు టౌన్, మండలం, కృష్ణాజిల్లా.

మాగాణి భూముల కౌలు బహిరంగ వేలము ప్రకటన

కృష్ణా జిల్లా, ఉయ్యూరు మండలం, ఉయ్యూరు టౌన్‌లో వేంచేసియున్న శ్రీ సోమేశ్వరస్వామి వారి దేవస్థానం, శ్రీ సీతంరాజు లింగరాజు గారి సత్రంనకు, కృష్ణా జిల్లా, పమిడిముక్కల మండలం, గురజాడ గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం తాలూకు సంపూర్ణ హక్కుభుక్తములు కల్గిన ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా భూములను హిందూ దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టం 30/87 సెక్షన్ 82 ప్రకారం 3 సంవత్సరములకు అనగా 2024-25 సంవత్సరము ప్రథమ పంట సార్వా పంట నుండి 2026-27వ సంవత్సరం ద్వితీయ పంట వరకు సాగు చేసుకొని ఫలసాయము అనుభవించు హక్కును, ఈ దిగువ తెలియపర్చిన షెడ్యూలు నందు చూపబడిన విధముగా 15-05-2024 బుధవారం ఉదయం గం.10-00 గం.లు మరియు 11-00ల నుండి దేవాదాయ శాఖ అధికారుల సమక్షమున బహిరంగ వేలంపాట జరుపబడును.

వ.నెం.	దేవస్థానం పేరు	ఆర్.ఎస్. నెం.	విస్తీర్ణం మాగాణి	ధరావత్తు రూ.	కాలపరిమితి	వేలం జరుపు ప్రదేశం
1.	శ్రీ సోమేశ్వరస్వామి వారి దేవస్థానం	584/1	6-00	12,000	2024-25 టు 2026-27	శ్రీ సోమేశ్వరస్వామి దేవస్థానం, ఉయ్యూరు ఉదయం 10-00 గం.
2.	శ్రీ సోమేశ్వరస్వామి వారి దేవస్థానం	560/1	3-50	6,000	2024-25 టు 2026-27	శ్రీ సోమేశ్వరస్వామి దేవస్థానం, ఉయ్యూరు ఉదయం 10-00 గం.
3.	శ్రీ సీతంరాజు లింగరాజుగారి సత్రం,ఉయ్యూరు	681/1	6-56	8,000	2024-25 టు 2026-27	శ్రీ సోమేశ్వరస్వామి దేవస్థానం, ఉయ్యూరు ఉదయం 10-00 గం
4.	శ్రీ రామలింగేశ్వర స్వామి గురజాడ వారి దేవస్థానం	69/4 69/3 69/2 69/1	3-15 3-40 3-25 3-25	6,000 7,000 6,000 6,000	2024-25 టు 2026-27	శ్రీ రామలింగేశ్వరస్వామి స్వామి గురజాడ వారి దేవస్థానం ఉదయం 11-00 గం.

ముఖ్యమైన షరతులు:

1) ఈ వేలం హిందూ దేవదాయ ధర్మదాయ శాఖ ఉన్నతాధికారుల ఆమోదపు ఉత్తర్వులకు లోబడి జరుగుచున్నది.
2) ఈ వేలంపాటలో పాల్గొనుటకు బకాయిలు ఉన్నవారు గాని లేదా లావాదేవీలు ఉన్నవారు గానీ పాటలో పాల్గొనరాదు.
3) పాటలో పాల్గొనువారు పాటకు ముందుగా తమ స్థితిగతులను తెలుపుతూ సాల్వెన్సీ సర్టిఫికెట్ దస్తావేజులు లేదా పట్టాదారు పాస్ పుస్తకం, టైటిల్‌డీడ్‌తో సహా హామీగా ఇచ్చి ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొను నిర్ణయం.
4) పాట అయిన వెంటనే పాడిన మొత్తం ధరావత్తు కాకుండా పూర్తి సొమ్ము చెల్లించు నిర్ణయం.
5) హెచ్చుపాటదారుని పేరు పాట ఖాయపరిచిన ఆమోదపు ఉత్తర్వులు పొందిన వెంటనే పాటదారు సొంత ఖర్చులతో కదప రిజిస్ట్రేషన్ చేయించి భూమిలోకి ప్రవేశించు నిర్ణయము.
6) ఈ వేలం జి.ఓ.యం.ఎస్. నెం. 379, రెవిన్యూ ఎండోమెంట్స్-1 డిపార్ట్‌మెంట్ తేది 11-3-2023 ఉత్తర్వులననుసరించి జరుగుచున్నది.
7) ఏ కారణము చేతనైనా వేలం పాట ఆపు చేయుటకుగాని, వాయిదా వేయుటకుగాని కారణం తెలుపకయే నిలిపివేయుటకు గాని డిపార్ట్‌మెంటు వారికి అధికారం కలదు.
8) మిగిలిన పాట షరతులు పాటకు ముందుగా చదివి వినిపించబడును.

ఉయ్యూరు,
తేది: 1-5-2024

ఇట్లు
గుర్రాల శ్రీనివాసరావు
కార్యనిర్వహణాధికారి

వానలో తేలిన బందరు అభివృద్ధి !

ప్రారంభమైనా ఇప్పటికీ అసంపూర్తిగా మిగిలిపోయాయి. ప్రస్తుత వైసిపి, గత టిడిపి ప్రభుత్వాల హయాంలో ఆయా పార్టీల ప్రజాప్రతినిధులకు బందరు అభివృద్ధిపై చిత్తశుద్ధిలేదని ముంపు సమస్య తేటతెల్లం చేస్తోంది.

2008 నుంచి అసంపూర్తిగానే

2008లో అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ స్కీం (యుఐడిఎస్‌ఎస్‌ఎంటి) ద్వారా మచిలీపట్నంలో డ్రైన్ల నిర్మాణానికి నిధులు విడుదలయ్యాయి. వర్షం నీటిని వేగవంతంగా సముద్రంలోకి తరలించేందుకు అనుగుణంగా కొన్ని ప్రాంతాల్లో డ్రైన్లను విస్తరించి పక్కా డ్రైన్లు (స్టోం వాటర్ డ్రైన్లు) నిర్మించారు. వాటి నిర్మాణాలు పూర్తికాకుండానే ఆయా ప్రభుత్వాలు నిధుల కేటాయింపులను నిలిపివేశాయి. దీని కొనసాగింపులో భాగంగా 2011లో అమృత ఫేజ్-2 కింద రూ.21.51 కోట్లు కేటాయించారు. ఈనిధులతో 13 కిలో మీటర్ల విస్తీర్ణంలోని డ్రైన్లను 2019 అక్టోబర్ 3 నాటికి పూర్తి చేయాల్సి ఉంది. ఎనీ ఫండింగ్ గ్రాంటు నుంచి రూ.68 కోట్లు మంజూరయ్యాయి. 2018 సెప్టెంబర్లో మరో 85 కిలోమీటర్ల మేజర్ డ్రైన్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. 2020 జనవరికి ఈ డ్రైన్ల నిర్మాణాలు పూర్తవ్వాలి. కానీ సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో తీవ్ర జాప్యం జరుగుతోంది.

సమస్య అధిగమించేందుకు నాలుగు పంప్ హౌస్‌లు

నీరు పల్లమెరుగు అన్నారు. నదుల నుంచి మెరక నుంచి పల్లానికి ప్రవహించే నీరు మేజర్ డ్రైన్ల ద్వారా బందరు ప్రాంతంలోని సముద్రంలో కలుస్తాయి. అయితే సముద్ర మట్టానికి సమాంతరంగా ఉన్న బందరు నగరంలో డ్రైన్లు నిర్మించినా పెద్దగా నీరు కదిలే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో ముంపు సమస్యను అధిగమించేందుకు డ్రైన్లలో నీరు ఎత్తి పోసేందుకు నాలుగు పంప్ హౌస్‌ల ఏర్పాటుకు ఈ స్కీంలలో ప్రణాళికలు రూపొందించారు. భారీ వర్షాలకు ఎగువ నుంచి వచ్చే నీటిని డ్రైన్ల ద్వారా నగరంలోకి చొచ్చుకు రాకుండా గేట్లు ఏర్పాటు చేసి ప్రధాన డ్రైన్లలోకి తోడేందుకు వీలుగా ఈ పంప్‌హౌస్‌లను ఏర్పాటు చేయాలి. అసలు డ్రైన్ల పనులే ముందుకు కదలకపోవడంతో పంపుహౌస్‌ల నిర్మాణం ప్రశ్నార్థకంగానే మారింది.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

G.W.O.P. No. 31/2024

(In the matter of the Minor Abdul Ayan, a/a 9 months)

Between :
ABDUL IRFAN .... Petitioner
AND
Meer Gousia Begum ... Respondent
W/o. Abdul Irfan, D/o Meer Hamadi, Beside Pattila Kottu 2nd House, Gaddi Bazar, Pattilakottu Centre, Machilipatnam.


పై నెంబరు ఓ.పి.లో మైనరు అయిన అబ్దుల్ అయాన్‌ను రెస్పాండెంటు నుండి తన కస్టడీకి ఇప్పించి గార్డియన్‌గా ధృవీకరణ కొరకు పై పిటీషన్‌ను పిటీషనర్ దాఖలు చేసియున్నారు. కావున సదరు పిటీషన్‌పై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు వున్న యెడల ది. 20-6-2024న పై కోర్టువారి యెదుట ఉదయం 10-30 గం.లకు హాజరై తెలుపుకొన గలరు. లేనియెడల పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించ బడును అని యిందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 20-6-2024

మచిలీపట్నం — **సోడిశెట్టి బాలాజీరావు**
ది.6-5-2024 — **పిటీషనర్ తరఫున న్యాయవాది**

బీభత్సం

వర్షం కురిసింది. దీంతో బందరు నగరంలో మోకాలిలోతు నీరిచేరింది. బసాంట్ ప్రాంతం జలమయమయ్యింది. గాలుల బీభత్సానికి గుడివాడలో పలుచోట్ల భారీ వక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో పలుచోట్ల ట్రాఫిక్ స్తంభించిపోయింది. బస్టాండ్ పూర్తిగా మునిగిపోవడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్ రోడ్డు, వినాయక గుడి రోడ్డు, అలాగే బైపాస్ రోడ్డు పూర్తిగా మునిగిపోవడంతో వాహన చోదకులు పలు ఇబ్బందులకు గురయ్యారు.



మైలవరంలో కారుమబ్బులు పట్టిన దృశ్యం

ఎన్‌టిఆర్ జిల్లాలో జల్లులు

ఎన్‌టిఆర్ జిల్లాలో సాయంత్రం ఆకాశం మేఘావృతమైంది. కొద్దిసేపు తేలికపాటి వర్షం కురిసింది. వాతావరణం చల్లబడటంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. ఎ.కొండూరు మండలం పోలిశెట్టిపాడు గ్రామంలో వడగండ్ల వాన కురిసింది. బలమైన గాలులు బీభత్సం సృష్టించాయి. విద్యుత్ లైన్లు దెబ్బతిన్నాయి. చెట్లు విరిగిపడ్డాయి. హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు గాలిలో ఎగిరిపడ్డాయి. పూరిగుడిసెలు దెబ్బతిన్నాయి. ముందు జాగ్రత్త చర్యగా విద్యుత్‌శాఖ అధికారులు కొద్దిసేపు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 20 of 2022

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at D.No.10-306, Opp.Guthikonda Junior College, Buchireddypalem Village & Mandal, SPSR Nellore District. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Mathi Srinivasa Rao** and 5 Others ... Opponents.

Notice

To,
Opp-2. **Koyyagura Manohar Babu,** S/o **Luther Martin,** Occ: Technician., R/o. D.No: 76-45-203/ F5, HB Colony, Bhavanipuram-520012, Vijayawada, Krishna District.
Opp-3. **Sankavarapu Ganapathi Rao,** S/o **Anjaneyulu,** Occ: Junior Assistant., R/o. 182, Kuchi, Kayalapadu, Gudlavasesu-521356, Vijayawada, Krishna District.
Opp-4. **Chattumala Bala Swamy,** S/o **Mories,** Occ: Senior Assistant in PET., R/o. D.No.43-10-27, Black-93, Opp Yadava Street, Ajithas Nagar, Vijayawada -520001, Krishna District.
Opp-5. **Ande Suneetha,** D/o **Rajinikantha Rao,** R/o D.No.8-265, Kothamisham Street, Kothuru Road, Vuyyuru-521165, Vijayawada, Krishna District.
Opp-6. **Mathi Saritha,** W/o **Srinivasa Rao,** R/o D.No.21-10-6, Sri Nagar Colony, 3rd Line, Sathya Narayana Puram-520011, Vijayawada, Krishna District.

పై నెంబరున డిస్‌ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసునిమిత్తం **తే04-06-2024**దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్‌ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

FORMAT C-1

(FOR CANDIDATE TO PUBLISH IN NEWS PAPERS, TV)

Declaration about Criminal Cases

As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **BARRE UDAYA KIRAN**

Name of Political Party : **BAHUJAN SAMAJ PARTY**

Name of Election : **General Assembly Election for A.P.State**

Name of Constituency: **83-SC- NANDIGAMA Assembly Constituency**

I, **BARRE UDAYA KIRAN** (name of candidate), a candidate for the above mentioned election, declare for public Information the following details about my Criminal antecedents.

(A) PENDING CRIMINAL CASES

Sl.No.	Name of Court	Case No. and Dated	Status of Case(s)	Section(s) of Acts Concerned and brief description of offence(s)
1.	Prl. Junior Civil Judge Nandigama	Cr.No. 262/2023	Under Inviolence	341, 188, 143 r/w 149

(B) Details about cases of conviction for Criminal Offences :

Sl.No.	Name of Court & date(s) of order(s)	Description of office(s) & Punishment Imposed	Maximum Punishment
1.	Not Applicable	Not Applicable	Not Applicable
2	Not Applicable	Not Applicable	Not Applicable
3.	Not Applicable	Not Applicable	Not Applicable

అక్రమ మద్యం స్వాధీనం

● రెండు వాహనాల సీజ్ ● ఐదుగురిపై కేసు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం సెబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిపిన దాడుల్లో భారీగా మద్యం స్వాధీనం చేసుకున్నారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఇబి) ఇన్‌స్పెక్టర్ ఎస్.మణికంఠ రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం.... జగ్గయ్యపేట ధనంబోడ్ ప్రాంతంలో అక్రమంగా నిల్వ ఉంచిన తెలంగాణా మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో గోపీకష్ణ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. అతని వద్ద నుండి 35 బాక్సుల్లో ఉంచిన 1680 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. వత్సవాయి మండలం చిట్యాల గ్రామంలో రెండు ద్విచక్రవాహనాలపై తెలంగాణా రాష్ట్రానికి చెందిన మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తుండగా, పోలీసులు పట్టుకున్నారు. నలుగురిపై కేసు నమోదు చేశారు. రెండు ద్విచక్ర వాహనాలను, 400 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. వత్సవాయి మండలం చిట్యాల గ్రామానికి చెందిన లంకెల రాజశేఖర్ రెడ్డిని అరెస్ట్ చేయగా, మిగిలిన ముగ్గురు బి.శ్రీనివాస రెడ్డి, బి.ప్రదీప్ రెడ్డి, బి.వీరారెడ్డి పరారీలో ఉన్నారు. ఈ దాడుల్లో జగ్గయ్యపేట సెబ్ స్టేషన్ సిబ్బంది, బోర్డర్ మొబైల్ పార్టీ సిబ్బంది, విజయవాడ ఇంటెలిజెన్స్ టీం సిబ్బంది పాల్గొన్నారు.



Format C-1

(For candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil(No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs Union of India & Anr).

Name and address of Candidate : **ARUNA KUMARI PRATHIPATI** W/o. Prathipati Ravi Sankar, D.No. 4-144/A, GF-2, Spoorthi residency, High School road, Ramavarappadu, Vijayawada rural, Krishna dist, Andhra Pradesh – 521108.

Name of political party : Independent
(Independent candidates should write "Independent "here)

Name of Election : General Election 2024 for Legislative Assembly Andhra Pradesh

Name of Constituency : 71-Gannavaram Assembly Constituency

I **ARUNA KUMARI PRATHIPATI** (name of candidate) a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending criminal cases

S.No.	Name of Court	Case No. and Dated	Status of case(s)	Section (s) of /ets concerned and brief description of offence(s)
1	Satya Narayanapuram Police station	FIR No. 646/2017	Charge Sheet Not Framed	Fir No. 646/2017 Satyanarayanapuram Police station Sections 151 Cr.P.C
2	Not Applicable	NA	NA	NA
3	Not Applicable	NA	NA	NA

(B) Details about cases of conviction for criminal offences

S.No.	Name of court & date(s) of orders(s)	Description of offence(s) & punishment imposed	Maximum punishment imposed
1	Not Applicable	Not Applicable	Not Applicable
2	Not Applicable	Not Applicable	Not Applicable
3	Not Applicable	Not Applicable	Not Applicable

ARUNA KUMARI PRATHIPATI
INDIPENDENT

ఎన్నికలపై విజ్ఞాపనలు, ఫిర్యాదులు చేయొచ్చు

● సాధారణ పరిశీలకులు నరహర సింగ్ బంగర్



ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో గన్నవరం, గుడివాడ, పామర్రు, పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సాధారణ ఎన్నికలకు సంబంధించి ఏవైనా విజ్ఞాపనలు ఫిర్యాదులు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని ఆయా నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు నరహర సింగ్ బంగర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. తాను గన్నవరం కేసరపల్లిలో ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల అతిథి గహంలో బస చేస్తున్నట్లు, విషయ తీవ్ర తను బట్టి సెల్ నెంబర్ 871 2693654 సంప్రదించవచ్చని తెలిపారు.



ఓటరు చైతన్యంతోనే ప్రజాస్వామ్యం బలోపేతం : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : స్వీప్ ద్వారా ఓటర్లను చైతన్య పరిచే కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనం, షార్ట్ ఫిల్మ్ పోటీల్లో విజేతలకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మంగళ వారం తమ చాంబర్స్‌లో విజేతలను అభినందించి మెడల్స్, నగదు బహుమతులు అంద జేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లను చైతన్య పరచడం ద్వారా ప్రజాస్వామ్యం బలోపేతం కాగలదనిలి ,ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగ వంటిదని, ప్రతి ఒక్కరు ఎన్నికలలో తమ ఓటు హక్కు వినియో గించుకో వాలని సూచించారు. స్వీప్ ద్వారా ఓటర్లను ఓటర్లను చైతన్యపరిచే కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో వివిధ పాఠశాల లకు చెందిన 8, 9, 10 తరగతుల విద్యార్థులకు చిత్రలేఖనం, షార్ట్ ఫిలిం ద్వారా ఓటర్లను చైతన్య పరచడం వంటి పోటీలు నిర్వహించారు. చిత్రలేఖనం పోటీలలో పాల్గొన్న విద్యార్థులలో ఉయ్యూరు శ్రీ శ్రీనివాస అక్షరాలయం విద్యార్థిని కె.కళ్యాణి, స్థానిక జై హింద్ హై స్కూల్ కు చెందిన విద్యార్థిని తిరుమని వెంకటేశ్వరమ్మ, అవనిగడ్డ ప్రభుత్వ హైస్కూల్ కు చెందిన విద్యార్థి పి. సుహాస్ ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు పొందగా, ప్రథమ బహుమతి విజేతకు 5 వేలు ద్వితీయ బహుమతి విజేతకు 3 వేలు తతీయ బహుమతి విజేతకు 2 వేలుచొప్పున నగదు బహుమతులు, మెడల్స్ కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, స్వీప్ నోడల్ అధికారి, జిల్లా సహకార శాఖ అధికారి కె చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నోటీసు
మహారాజశ్రీ అవనిగడ్డ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో
(జూనియర్ డివిజన్)
ఓ.ఎస్. 21/2021

బిట్వీన్ :
కోసూరు వెంకట కృష్ణ .... వాది
అండ్
దాస్యం వీర వెంకట నాగ సత్యనారాయణ సూరి .... ప్రతివాది

ప్రతివాది : దాస్యం వీర వెంకట నాగ సత్యనారాయణ సూరి, తండ్రి : లేటు యోగనాథ్ సూరి, ఆర్/ఓ అవనిగడ్డ, అవనిగడ్డ మండలం.

మీపై పై కోర్టువారి ఎదుట మీరు వ్రాయించి ఇచ్చిన ప్రామిసరీ నోటు బకాయి రాబట్టుకొనుటకు పై నెంబరు గల దావా దాఖలు చేసినాము. సదరు దావాలో మీకు ఎట్టి అభ్యంతరాలు వున్న యెడల ది. 17-5-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారు పిలిచినప్పుడు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై అభ్యంతర ములు తెలుపుకోగలరు. లేనియెడల మీపై దావా గ్రంథములు నడిపించబడును.

శ్రీ కోర్టువారి అనుమతితో

అవనిగడ్డ ఇట్లు
ది.7-5-2024 బొప్పన సుబ్రహ్మణ్యేశ్వరరావు,
విక్కుర్తి రామకృష్ణ.
న్యాయవాదులు, అవనిగడ్డ
సెల్ : **9959694999**

నోటీసు
మహారాజశ్రీ అవనిగడ్డ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో
(జూనియర్ డివిజన్)
ఐ.ఎ. 66/2024 ఇన్ ఓ.ఎస్. 21/2021

బిట్వీన్ :
కోసూరు వెంకట కృష్ణ .... పిటీషనర్/వాది
అండ్
దాస్యం వీర వెంకట నాగ సత్యనారాయణ సూరి .... రెస్పాండెంట్ / ప్రతివాది

రెస్పాండెంట్: దాస్యం వీర వెంకట నాగ సత్యనారాయణ సూరి, తండ్రి : లేటు యోగనాథ్ సూరి, ఆర్/ఓ అవనిగడ్డ, అవనిగడ్డ మండలం.

మీపై పై కోర్టువారి ఎదుట మీరు వ్రాయించి ఇచ్చిన ప్రామిసరీ నోటు ఆధారంగా మీరుThe Coastal Local Area Bank LImited మోపిదేవి వారి వద్ద నిలువలో ఉండి మీరు డ్రా చేయుటకు సిద్ధంగా వున్న మొత్తంను జప్తు కోరుతూ పై నెంబరు గల దావా దాఖలు చేసి అందలి ఐ.ఎ. 66/2024 నెంబరుగాను ఐ.ఎ.లో జప్తు ఉత్తర్వులు కూడా పొందివున్నాము. సదరు ఐ.ఎ.లో మీకు ఎట్టి అభ్యంతరాలు వున్న యెడల ది. 17-5-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారు పిలిచినప్పుడు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై అభ్యంతరములు తెలుపుకోగలరు. లేనియెడల మీపై దావా గ్రంథములు నడిపించబడును.

శ్రీ కోర్టువారి అనుమతితో

అవనిగడ్డ ఇట్లు
ది.7-5-2024 బొప్పన సుబ్రహ్మణ్యేశ్వరరావు,
విక్కుర్తి రామకృష్ణ.
న్యాయవాదులు, అవనిగడ్డ
సెల్ : **9959694999**

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs.Union of India &Anr.)

Name and address of candidate: **Vallabhaneni Vamsi Mohan, D.no.1-150/4B, Sri Nagar Colony, Gannavaram-521101. Gannavaram Mandal, Krishna District**

Name of political party: **Yuvajana Sramika Rythu Congress Party**

(Independent candidates should write "Independent" here)

Name of Election: **General Election 2024 for Legislative Assembly Andhra Pradesh**

*Name of Constituency: **71-Gannavaram Assembly Constituency**

I **Vallabhaneni Vamsi Mohan** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	**Special Court for trial of criminal cases relating to elected M.Ps & M.L.As, Vijayawada**	**CC NO. 2481/2023**	**Charges have been framed on 15/02/2024**	**FIR No. 276/2019, Patamata P.S.** **Sections 188, 143, 149 of IPC & Section 32 of Police Act** **Unlawful assembly & disobedience to order duly promulgated by the public servant**
2	**Special Court for trial of criminal cases relating to elected M.Ps & M.L.As, Vijayawada**	**CC NO. 2475/2023**	**Charges have been framed on 15/02/2024**	**FIR No. 339/2019, Patamata P.S.** **Sections 143, 145, 188, 153-A, 149 of IPC & Section 32 of Police Act** **Unlawful assembly & causing inconvenience to the public and raising slogans**
3	**Special Court for trial of criminal cases relating to elected M.Ps & M.L.As, Vijayawada**	**CC NO. 2479/2023**	**Charges have been framed on 15/02/2024**	**FIR No. 342/2019, Patamata P.S. Sections 188 R/w. 149 of IPC & Section 131 of Representation of Peoples Act and Section 32 of Police Act** **Raising slogans and causing disturbance to the polling process**

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	**Maximum Punishment Imposed**
1	Not Applicable	Not Applicable	Not Applicable
2	Not Applicable	Not Applicable	Not Applicable
3	Not Applicable	Not Applicable	Not Applicable

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

DR. VAMSI VALLABHANENI,
Yuvajana Sramika Rythu Congress Party

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
బుధవారం
8 మే 2024

ఉద్యోగులు వారి జిల్లాల్లోనే ఓటు వినియోగించుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కష్ణాజిల్లాలో పని చేస్తూ ఇతర జిల్లాల్లో ఓటు హక్కు కలిగిన ఉద్యోగులు వారి ఓటు హక్కును వారికి ఏ జిల్లాలో ఎక్కడ ఉన్నదో అక్కడే వినియోగిం చుకోవాలని బుధవారం నుండి మచిలీపట్నం చిలకలపూడి లోని పాండురంగ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రం లో వేసుకునేందుకు అవకాశం లేదని జిల్లా ఎన్నికల అధికారి డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారంతో కేంద్రం మూసి వేస్తున్నట్లు, బుధవారం నుండి ఎటువంటి పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమాలు పాండురంగ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరగవన్నారు. కావున జిల్లాలో పనిచేస్తున్న ఇతర జిల్లాల ఉద్యోగులు ఈ విషయం గమనించాలని కోరారు.



నాలుగో రోజు 209 పోస్టల్ బ్యాలెట్లు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించి ఫెసిలిటేషన్ సెంటర్ అయిన జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో మంగళవారం ఉదయం 9గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్లు 209 మంది ఉపయోగించుకున్నారు. ఈ 209 మంది గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు, విజయవాడ రూరల్ మండలాలకు సంబంధించి ఓటర్లుగా ఉన్నారు. అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య గన్నవరం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఆధ్వర్యంలో పోలింగ్ ప్రశాంతంగా పారదర్శకంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ పోలింగ్ ను వివిధ రాజకీయ పార్టీల ఎన్నికల ఏజెంట్లు పరిశీలించారు. పోలింగ్ ముగిసిన తరువాత ఈ పోస్టల్ బ్యాలెట్ లను సీల్ చేసి భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్ధార్ లు కె.షఫి కుమార్, జి.శ్రీలత పాల్గొన్నారు.

బిజెపి, టిడిపి, వైసిపిలతో రాష్ట్రానికి తీరని అన్యాయం

- దేవాదాయ, స్వాతంత్ర్య సమరయోధుల భూములను కొట్టేసిన టిడిపి, వైసిపి అభ్యర్థులను ఓడించాలి
- 33వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో సిపిఎం సెంట్రల్ అభ్యర్థి సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ : దేవాదాయ భూములను, దేవాలయ ఆస్తులను, స్వాతంత్ర సమరయోధుల భూములను కొట్టేసిన నేతలకు ఓటు అనే ఆయుధం ద్వారా తగిన శాస్తి చెప్పాలని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబూరావు పిలుపు నిచ్చారు. 33 వ డివిజన్ సత్యనారాయణపురంలో ఇండియా బ్లాక్ (కాంగ్రెస్, సిపిఐ, ఆమ్ఆద్మీ, ఆర్జెడి) బలపరిచిన సిపిఎం అభ్యర్థి సిహెచ్. బాబురావు ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. వివిధ వర్గాల ప్రజలు బాబూరావుకు మద్దతు పలికారు. విజయవాడ ప్రశాంతతను కాపాడాలంటే వైసిపి, టిడిపి అభ్యర్థులకు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. శాసనసభకు, పార్లమెంటుకు వేసే ఓట్లన్నీ తన ఖాతాలోనే పడినట్లుగా భావించాలని మోడీ చెప్పారని, వైసిపి, తెలుగుదేశం పార్టీలకు వేసిన ఓట్లన్నీ మోడీ ఖాతాలోనే పడినట్లే ప్రజలు భావించాలని అన్నారు. గడిచిన ఈ పదేళ్లలో రాష్ట్రానికి చేసిన అన్యాయంపై మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వైసీపీ అవినీతి పాలనకు మద్దతునిచ్చింది కేంద్రం, మోడీ కాదా అని నిలదీశారు. ప్రధాని మోడీ, సిఎం జగన్ ఒకరికొకరు గత ఐదేళ్లు రక్షణగా నిలబడ్డారని, రాష్ట్ర ప్రజలను ముంచేశారని దుయ్యబట్టారు. ఇప్పుడు తెలుగుదేశం అధ్యక్షులు చంద్రబాబు మోడీతో జతకట్టారని, అందరూ కలిసి రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రత్యేక హెూదా, విభజన హామీలు, రాజధాని అమరావతి, వెనకబడిన ప్రాంతాల అభివద్ధి అంశాలపై మోడీ పల్లెత్తు మాట మాట్లాడకుండా మరోసారి రాష్ట్రాన్ని దగా చేశారని మండిపడ్డారు. పదేపదే ద్రోహం చేసిన బిజెపి ప్రభుత్వానికి తెలుగుదేశం, వైసిపి మద్దతు ఇవ్వటం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్‌లో కుస్తీ పడుతూ, ఢిల్లీలో దోస్తీ చేస్తున్న తెలుగుదేశం, వైసీపీలకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఓటర్లను కోరారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గాన్ని ఎన్నికల కమిషన్ సమస్యాత్మక నియోజకవర్గంగా ప్రకటించిందని, మోడల్ నియోజకవర్గంగా మారుస్తామని ప్రకటించిన వైసీపీ, తెలుగుదేశం నేతలు సమస్యాత్మక ప్రాంతంగా మార్చటం సిగ్గుచేటని, ఈ పాపం ఈ పార్టీలదేనని తీవ్రంగా విమర్శించారు. వ్యక్తిగత దూషణలు, గులకరాయి రాజకీయం, ఘర్షణలు రెచ్చగొట్టుడు చర్యలతో విజయవాడ వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నగర ప్రజలలో భయాందోళనలు నెలకొల్పుతూ, నియోజకవర్గ ప్రతిష్టను దిగజార్చుతున్న టిడిపి, వైసిపి అభ్యర్థులకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ప్రజలకు రక్షణ లేకుండా చేస్తూ, అమాయకులను బలి చేస్తున్నారని అన్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం నగరంలో చిచ్చు పెడుతున్నారని, ఇప్పటికే గంజాయి కేంద్రంగా మార్చారని, బ్లేడ్ బ్యాచ్‌ల నిలయంగా తయారు చేశారని దుయ్యబట్టారు. ఈ పార్టీల చర్యలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని, నగరంలో ప్రశాంత వాతావరణాన్ని కోరుకుంటున్నారని అన్నారు. ప్రశాంతత కోసం తనను గెలిపించాలని, రౌడీయిజం చేసే నేతలను ఓడించాలని అన్నారు. సత్యనారాయణపురం ప్రాంతాన్ని నేతలు వాడుకుని వదిలేశారని, అభివద్ధి చేసింది శూన్యం అని అన్నారు.కర్మల భవనాన్ని కూల్చడమే తప్ప, నిర్మించడం చేతకాని పాలకులకు బుద్ధి చెప్పాలన్నారు. నెలకు రూ.120 ప్రతి కుటుంబం నుండి చెత్త పన్ను వసూలు చేస్తున్న చెత్త ప్రభుత్వాలకు స్వస్తి పలకాలన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై నికరంగా పోరాడే కమ్యూనిస్టులను, కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. సత్యనారాయణపురం రైల్వే లైన్ తొలగింపుకు, బిఆర్టిఎస్ రోడ్డు ఏర్పాటుకు కషి చేసిన కమ్యూనిస్టులకు ఓటు వేసి, తనను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ నాయకులు నరహరిశెట్టి నరసింహారావు, వి గురునాధం మాట్లాడుతూ... విజయవాడ నగరంలో పోటీ చేస్తున్న ఇండియా బ్లాక్ బలపరిచిన కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నగరాభివృద్ధికి వైసిపి, టిడిపిలను ఓడించి, ఇండియా బ్లాక్ వారిని గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు సాంబశివరావు, ఉపాధ్యాయ ఉద్యమ నేత రాము,కాంగ్రెస్ నేతలు వేముల శ్రీనివాస్, సిపిఎం నేతలు ఎన్ సిహెచ్. శ్రీనివాస్, ఎన్‌సిహెచ్ సుప్రజ, మురళి, చారి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబురావు



మాట్లాడుతున్న అబ్దుల్ మతీన్, పక్కన ఇండియా వేదిక నాయకులు

బిజెపి దాని తొత్తు, పొత్తు పార్టీలను తరిమికొట్టండి

- మచిలీపట్నం కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి అబ్దుల్ మతీన్

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మతోన్మాద బిజెపితో అంటకాగుతున్న వైఎస్సార్సీపీ,టిడిపి పార్టీలను ఓటుతో తరిమి కొట్టాలని మచిలీపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అబ్దుల్ మతీన్ పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మచిలీపట్నం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి గొల్లు కష్ణ ,సిపిఎం పార్టీ నాయకులతో కలసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్సీపీ తొత్తుగా,టిడిపి పొత్తు గా మారి మోడీ కి గులాంగిరి చేస్తున్నారనీ విమర్శించారు. అధికార దాహంతో చంద్రబాబు పొత్తు పెట్టుకున్నాడని గత పదేళ్ళలో రాష్ట్రాన్ని నాశనం చేసిన టిడిపి, వైసిపి పార్టీలను ప్రజలు తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాహుల్ గాంధీ తొలి సంతకం ప్రత్యేక హెూదా మీద సంతకం చేస్తారని తెలిపారు. తాము అధికారంలోకి వస్తే రోల్డు గోల్డు, పోర్టు అనుబంధ పరిశ్రమలు తీసుకువస్తామని అలాగే తాగు,సాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా మోపిదేవి మండలం బండికోళ్ళ లంక, తూర్పుపాలెం వద్ద రిజర్వాయర్ నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు కొడాలి శర్మ,బూర సుబ్రహ్మణ్యం,సి హెచ్ రాజేష్, ఈడే రామారావు,కాంగ్రెస్ నాయకులు చంద్ర శేఖర్,నల్లాబోలు కుమారి,సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలి

- పోలీస్ పరిశీలకులు ప్రీతీందర్ సింగ్

ప్రజాశక్తి-విజయవాడ : పడమట పోలీస్ స్టేషన్ పరిధిలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు, ఆటోనగర్ చెక్ పోస్టు, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంటుపల్లి ఇంటర్ డిస్టిక్ చెక్ పోస్ట్ లను అబ్జర్వర్ ప్రీతిందర్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో శాంతి భద్రతల దృష్ట్యా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఈనెల 13 వ తేదీన పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో డబ్బు, మద్యం అక్రమ రవాణ జరుగకుండా జిల్లాలోని అన్ని చెక్ పోస్టుల వద్ద పోలీస్ సిబ్బంది గట్టి నిఘా ఉంచాలని తెలిపారు. అంతర్రాష్ట్ర సరిహద్దులు జిల్లా సరిహద్దులు ఇరువైపులా వచ్చి పోయే వాహనాలను పూర్తిగా తనిఖీ చేసిన తరువాతే విడిచి పెట్టాలన్నారు. అధిక మొత్తంలో నగదు, విలువైన వస్తువులు ధ్రువీకరణ పత్రాలు లేకుండా రవాణ జరుగుతుంటే స్వాధీనం చేసుకుని ఉన్నతాధి కారులకు తెలియజేయాలని ఆదేశించారు. చెక్ పోస్టుల వద్ద రికార్డులు తనిఖీ చేశారు. అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల వద్ద పోలీస్ సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా పోలీస్ పరిశీలకులు ప్రీతిందర్ సింగ్ ఆదేశించారు.


రికార్డులు పరిశీలిస్తున్న ప్రీతీందర్‌సింగ్

ఆయన అవినీతి చిట్టాను 'వెల'కట్టలేం !!

- బినామీల పేరుతో దోపిడీ
- యథేచ్ఛగా స్థలాల కబ్జా
- భవనాల అనుమతులకు లంచాలు
- గుడిని, గుడిలోని లింగాన్నీ మింగిన వైనం



ప్రజాశక్తి - విజయవాడ : ఉమ్మడి కృష్ణాజిల్లాలో వైసిపి తరపున రంగలోకి దిగిన ఓ మాజీ మంత్రి అవినీతి చిట్టా భారీగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత మొదటి రెండేళ్లపాటు మంత్రిగా ఉన్న ఆయన...తన మంత్రి పదవిని అడ్డుపెట్టుకుని విజయవాడ నగరపాలక సంస్థలో తన మనిషిగా ముద్రపడిన ప్రజాప్రతినిధి సాయంతో బినామీల ద్వారా ఇష్టారాజ్యంగా అవినీతి వ్యవహారాలకు తెరలేపినట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. తన శాఖకు చెందిన భూములను బినామీల పేరుతో లీజుకు తీసుకోవడం, ఆ శాఖలోని ఉన్నతాధికారులు, మధ్య దళారుల సాయంతో వాటిని దక్కించుకోవడం వంటి వ్యవహారాలు నడిపినట్లు విమర్శలున్నాయి. విజయవాడ హౌసింగ్ బోర్డు కాలనీలో కాపు కళ్యాణ మండపానికి సంబంధించిన కోట్లాది రూపాయల విలువైన ఐదారు వందల గజాల స్థలాన్ని బినామీల సాయంతో కాజేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. వన్‌టౌన్ కబేళా ఏరియాలో కోట్లాది రూపాయలు విలువైన రెండు వేల గజాల స్థలాన్ని పార్కు స్థలం కింద వదిలేశామని, ఆ స్థలం తమకు అప్పగించాలని సంబంధిత స్థలానికి చెందిన ఏడెనిమిది మంది రెండేళ్ల నాడు అప్పుడు మంత్రిగా ఆ సిట్టింగ్ ఎంఎల్ఎను కలిసి విజ్ఞప్తి చేసుకున్నారు. అయితే నగరపాలక సంస్థలోని అధికారపక్షం బలాన్ని, అధికారులను ఉపయోగించి, ఆ విలువైన స్థలాన్ని కబ్జా చేసినట్లు ఆనాడే జోరుగా ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. అలాగే అప్పట్లోనే ఆ మంత్రి పేరును ఉపయోగించుకొని ఆయనకు పిఎగా పనిచేసిన విఎంసికి చెందిన ఓ పిఆర్ఒ సూర్యారావుపేటలోని కోట్లాది రూపాయల విలువైన ఓ భవనాన్ని కబ్జా చేయడం, దానిపై పెద్దఎత్తున రగడ చోటుచేసుకోవడం, చివరికి ఈ వ్యవహారం ఆ మంత్రికి కూడా చుట్టుకోవడం జరిగిపోయాయి. ఈనేపథ్యంలో ఆ పిఆర్ఒ, మంత్రి మధ్య తీవ్రమైన బేదాభిప్రాయాలు రావడం, పోలీసు కేసు వరకూ వెళ్లడం జరిగిపోయాయి. ఈ వ్యవహారంలోనే విఎంసి పిఆర్ఒ పోస్టు కూడా ఊడిపోవడం గతంలో పెద్ద చర్చనీయాంశమైంది. ఇక దుర్గగుడి వ్యవహారంలో అక్కడి స్టాల్స్ నిర్వహణ దగ్గర నుంచి అధికారులు, ఉద్యోగుల నియామకం వరకు అనేక రూపాల్లో భారీ మొత్తంలోనే అప్పట్లో మంత్రి రాబట్టుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. వన్‌టౌన్లో కాంప్లెక్స్‌ల నిర్మాణాలకు అనుమతులిప్పించే దగ్గర నుంచి అలాగే విలువైన స్థలాలు, భూములకు సంబంధించి వినియోగ మార్పిడికి అటు విఎంసిలోని టౌన్‌ప్లానింగ్, ఇటు విఎంసిలోని ప్రధాన ప్రజాప్రతినిధి అధికారాన్ని అడ్డంపెట్టుకొని కోట్లాది రూపాయల మేర సెటిల్‌మెంట్లు చేసినట్లు ఆరోపణలున్నాయి. ఈ వ్యవహారాల్లోనే సుమారు రూ.4 కోట్ల వరకు చేతులు మారినట్లు సమాచారం. విఎంసి ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి వన్‌టౌన్లో కోట్లాది రూపాయల విలువైన పనులు జరిగాయి. ఈ పనులను పెద్ద కాంట్రాక్టర్ల ద్వారా చేయించాల్సి ఉండగా, వాటిని బిట్లుబిట్లుగా విభజించి అప్పటి మంత్రి సొమ్ము చేసుకున్నట్లు తెలిసింది. రూ.5 లక్షలలోపు పనులుగా చూపి ఇంజినీరింగ్ అధికారులతోనే చేయించి, నామినేషన్ పద్ధతి చేసినట్లు చూపి సంబంధించిన బిల్లులను విఎంసి సాధారణ నిధుల నుండి మంజూరు చేయించుకున్నట్లు తెలిసింది. ఇందుకుగాను అధికారులపై తీవ్రస్థాయిలో వత్తిడి తీసుకొచ్చినట్లు తెలిసింది. మున్సిపల్ స్థలాలను ప్రైవేటు వారికి లీజుకు ఇప్పించడంలో, కొన్ని స్థలాలను కబ్జా చేయించడంలో అప్పట్లో ఆ మంత్రి పాత్ర పరోక్షంగా తెరవెనుక నడిచేదని ప్రచారం జోరుగా సాగింది. విఎంసి పరిధిలో చేయించే వివిధ రకాల పనుల కమీషన్లలోనూ వాటాలను పొందినట్లు విమర్శలున్నాయి. భవనాలు, కాంప్లెక్స్‌ల నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయించే దగ్గర నుంచి వన్‌టౌన్లో విఎంసికి సంబంధించి ఏ చిన్న పని కావాలన్నా... ఆయన చెబితేనే జరిగేవని, తద్వారా ముడుపులు పుచ్చుకునే వారనే ప్రచారం సాగింది. ఇలా నగర పరిధిలో అనేక వ్యవహారాలను అడ్డుపెట్టుకుని అవినీతికి తెరతీయడం ద్వారా కోట్లకు పడగలెత్తిన ఆ మాజీ మంత్రి ఇప్పుడు మళ్లీ వైసిపి తరపున పోటీకి దిగడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.


ఓటు వేస్తున్న ఎస్‌పి నయీం అస్మి

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి : ఎస్‌పి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వినియో గించుకోవాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి సూచించారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల విధులు పాల్గొనే అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించిన నేపథ్యంలో నోబుల్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పేసిలెటేషన్ కేంద్రంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే జిల్లావ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు.

యార్లగడ్డ, బాలశౌరి ప్రచారం

ప్రజాశక్తి-గన్నవరం : మండలంలోని బిబిగూడెం, గొల్లనపల్లి, చిక్కవరం గ్రామాల్లో మంగళవారం టిడిపి గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి యార్లగడ్డ వెంకటేశ్వరరావు ప్రచారం నిర్వహించారు. మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలసౌరి, నియోజకవర్గ పరిశీలకులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి ఓట్లు అడిగే అర్హత లేదని అన్నారు. ఐటి కంపెనీ తేవడంతో పాటు బ్రహ్మయ లింగయ్య చెరువును రిజర్వాయర్ చేయడం, పోలవరం కాలవపై కోటి రూపాయలతో మోటార్లు ఏర్పాటు చేయడం గెలిచిన మరుక్షణం చేస్తామని యార్లగడ్డ చెప్పారు. జగన్ రెడ్డి గత ఎన్నికల్లో అక్కచెల్లెళ్లకు ఇచ్చిన మద్య నిషేధాన్ని ఎందుకు అమలుపరచలేదో చెప్పాలన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న పార్థసారథి, బాలశౌరి

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడం ఖాయం అన్నారు. గ్రామ నాయకులు బోయపాటి బుల్లియ, నల్ల బాబు, బోయపాటి కోటేశ్వరరావు, శేషగిరిరావు, కోటగిరి వరప్రసాదరావు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి వైసిపితోనే సాధ్యం : జ్ఞానమణి


ప్రచారం నిర్వహిస్తున్న జ్ఞానమణి

ప్రజాశక్తి-పెదపారుపూడి : రాష్ట్ర అభివద్ధికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కైలే జ్ఞానమని మంగళవారం అన్నారు. మండల కేంద్రమైన పెదపారుపూడి గ్రామంలో ఎన్నికల ప్రచార నిమిత్తం గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందించిన, అందించబోతున్న సంక్షేమ అభివద్ధి కరపత్రాలను పంపిణీ చేస్తూ త్వరలో జరగబోతున్న సార్వత్రిక ఎన్నికలలో పామర్రు ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కైలే అనిల్ కుమార్ ను, మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సింహాద్రి చంద్రశేఖర్ లకు రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాజీ సభ్యురాలు మూల్పూరి హరీష, సచివాలయాల మండల కన్వీనర్ జాజుల చిన్నారి, నాయకులు జాజుల నాగరాజు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలంలోని నాగాయతిప్ప, మోపిదేవిలంక గ్రామ పంచాయతీలలో మంగళ వారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం హెూరెత్తింది. నాగాయతిప్ప - 1 గ్రామ సచివాలయం పరిధిలో మండల పార్టీ కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరరావు (బుల్లి) ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున ముమ్మర ప్రచారం నిర్వహించారు. మోపిదేవి లంక పంచాయతీ సర్పంచ్ మోర్ల జ్యోత్స్న, పిఎసిఎస్ చైర్మన్ గరికిపాటి గోవిందరాజులు, జిల్లా కార్యదర్శి మోర్ల శ్రీనివాసరావు, మండల పార్టీ బీసీ సెల్ కన్వీనర్ రాజులపాటి నాగేశ్వరరావు ల పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. ప్రచారంలో భాగంగా వచ్చిన మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావుకు స్థానిక నేతలు ఘన స్వాగతం పలికారు.


ప్రచారంలో పాల్గొన్న వైసిపి నాయకులు

అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు, మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు లకు ప్రతి ఒక్కరూ తమకు గల రెండు ఓట్లను సీలింగ్ ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

జనసేన అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి-చల్లపల్లి : తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులు వల్లభనేని బాలసౌరి, మండలి బుద్ధప్రసాద్‌ల విజయం కోరుతూ బావ బావమరుదులు కనపర్తి అవనీంద్ర, మండలి వెంకట్రామ్‌లు చల్లపల్లి మండలం మేకావారిపాలెంలో మంగళవారం ఉదయం ప్రచారం చేపట్టారు. అవనిగడ్డ నియోజకవర్గ కూటామి అభ్యర్థి డా.మండలి బుద్ధప్రసాద్ అల్లుడు, ఎన్నారై అవనీంద్ర, కుమారుడు వెంకట్రామ్‌లు మేకావారి పాలెంలో ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మోర్ల రాంబాబు, మచిలీపట్నం పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి పైడి పాముల కష్ణకుమారి. సీనియర్ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, నేతలు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


ప్రచారం నిర్వహిస్తున్న కొడాలి నాని

కొడాలి నాని విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - గుడివాడ : ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం 41వ రోజుకు చేరుకుంది. మంగళవారం మండలంలోని తుమ్మలపల్లి, వెన్ననపూడి, వి ఆర్ పురం, నందివాడ గ్రామాల్లో ఎమ్మెల్యే నాని విస్తతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గ్రామాల్లోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఎమ్మెల్యే కొడాలి నాని నివాళులర్పించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఎన్నో గొప్ప విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి, చరిత్రలో నిలిచిపోయే పాలన అందించారని చెప్పారు. ఇటువంటి గొప్ప పాలనలో తాను భాగస్వామిని అయినందుకు తనకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. గుడివాడ నియోజకవర్గంలో ఐదేళ్లలో తాను చేసిన అభివద్ధి, అందించిన సంక్షేమం చూసి మరోసారి ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్ ని గెలిపించాలని ఎమ్మెల్యే కొడాలి నాని కోరారు. ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ పెయ్యల ఆదాం, జడ్పిటిసి కందుల దుర్గాకుమారి, కష్ణాజిల్లా యువజన విభాగ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, ఎంపీటీసీలు వెన్న ప్రభావతి, గుజ్జుల చైతన్య జ్యోతి, పిట్ట విశ్రాంతమ్మ, గుత్తా సత్యనారాయణ (చిన్ని), సర్పంచులు సింగాల రాధాకష్ణ, తప్పిట ధనలక్ష్మి, జాజుల జోస్నా దేవి, కర్నాటి సత్యనారాయణ, తెనాలి అనరుణ కుమారి, వసంతల సత్యవతి పాల్గొన్నారు.

ప్రచారాల హోరు

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - తిరువూరు : ఓటుహక్కుఅనేది మన రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కని, కాబట్టి ఎటువంటి ప్రలోభాలకులొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని జనవిజ్ఞాన వేదిక (జెవివి) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.గంగాధర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దీనితో పాటు రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, రాజ్యాంగం ఆశించిన లక్ష్యాలను అమలుపరిచేలా ఎన్నికల మ్యానిఫెస్టో ఉండాలని ఆయన కోరారు. మంగళవారం తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జెవివి రాష్ట్ర కమిటీ రూపొందించిన పీపుల్స్ మ్యానిఫెస్టో ప్రచార బుక్‌లెట్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజలలో శాస్త్రీయ ఆలోచనలు పెంచేలా పాలకుల విధానాలు ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.హరి కృష్ణ, నాయకులు ఎం.రాం ప్రదీప్, కె.పాపారావు, ఎం.సుధాకర్, డి.సుదర్శన్, బి.సైదులు, ఎస్‌డి.సుభాని, జి.సురేంద్ర నాథ్ పాల్గొన్నారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్టుపై నిరసన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : బిల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలని టిడిపి మండల నాయకుల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. మన ఆస్తులకు మనం యజమానులుగా ఉండాలంటే వైసిపి ప్రభుత్వాన్ని జగన్‌ని ఓడించాలని, మన భూములకు రక్షణ ఉండాలంటే టిడిపి ఓటువేసి చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిని చేయాలని అన్నారు. అనంతరం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలని రెప్రెజెంటేషన్ స్థానిక రెవెన్యూ కార్యాలయ ఉద్యోగికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు బొమ్మిన కోటేశ్వరరావు, మాజీ ఉప సర్పంచ్ చాట్ల చందా, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలం లోని మల్కా పురం గ్రామంలో సాధా రణ ఎన్నికల నేపథ్యంలో నందిగామ ఎసిపి రవికిరణ్ నిద్ర కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో శాంతియుత వాతావరణం స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అందరూ కలిసిమెలిసిగా ఉండాలని ఉన్నారు. గ్రామాల్లో ఎటువంటి ఘర్షణలు గానీ విద్వేషాలు గాని జరిగితే చట్టం తన పని చేసుకుని వెళ్ళిపోతుందని తెలిపారు. చిల్లకల్లు ఎస్ఐ వి.సతీష్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుడు మృతి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో పాత బస్టాండ్ సమీపంలో సోమవారం ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంలో భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందారు. నందిగామ పట్టణంలో నివాసం ఉంటున్న భవన నిర్మాణ కార్మికుడు పాటిబండ్ల మధు (35) సోమవారం టాపీ పనికి వెళ్లారు. రెండో అంతస్తులో రేకులు షెడ్డుపై పని చేస్తుండగా సిమెంటు రేకు విరిగి కింద పడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన కార్మికుడు మధును నందిగామ ప్రభుత్వ ఆస్పత్రి తరలించారు. అప్పటికే మృతి చెందారు. మృతునికి భార్య, కుమారుడు వున్నారు. మృతదేహాన్ని నందిగామ మార్చురికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని నందిగామ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు రామస్వామి, గౌరవ అధ్యక్షులు పిఠాని మేస్త్రీ సందర్శించారు. మతుడు కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. రూ.25 లక్షల ఎక్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ అభ్యర్థి వజ్రయ్య విస్తృత ప్రచారం

ప్రజాశక్తి- నందిగామ నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలంలోని గుండెమాధవారం, పెద్దాపురం, అల్లూరు, బోడడా జమ్మవరం గ్రామాలలో సోమవారం నందిగామ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందా వజ్రయ్య విస్తృత ప్రచారం చేశారు. ఇండియా వేదిక బలపరచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందా వజ్రయ్యకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. నందిగామలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిపిస్తే నందిగామ రూపురేఖలు మారుస్తామని హామీ ఇచ్చారు. సిపిఎం, సిపిఐ సహకారంతో మరింత అభివృద్ధి పనులు చేస్తామని చెప్పారు. నందిగామ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందా వజ్రయ్యకు ప్రజల నుండి మిశ్రమ స్పందన లభించింది.



ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం సెంట్రల్ అభ్యర్థి సిహెచ్.బాబూరావును, కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి వల్లూరు భార్గవ్‌ను గెలిపించాలని సిపిఎం, కాంగ్రెస్ నాయకులు కోరారు. 60వ డివిజన్‌లో వాంబే కాలనీ నుండి దేవినగర్ వైపు వెళ్లే రైల్వే ట్రాక్ వద్ద మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు మాట్లాడుతూ వాంబే కాలనీలో కాలినడకన వెళ్లేవారు వాహనదారులు తప్పనిసరిగా బాబూరావుకు, భార్గవ్‌కు ఓట్లు వేస్తామని హామీ ఇస్తున్నారని అన్నారు. దేవినగర్ వెళ్లాలంటే 10 కిలోమీటర్లు తిరిగి రావలసి వస్తుందని వాంబే కాలనీ శాంతినగర్ ప్రకాష్ నగర్, సింగ్ నగర్ వైపు తిరిగి రావాల్సి వస్తుందని దీనివల్ల స్కూల్‌కి వెళ్లే విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, వ్యాపారులు, ఇబ్బంది పడుతున్నారని ఉద్యోగానికి వెళ్లాలంటే ఆలస్యం అవుతుందని ఎమర్జెన్సీ అవసరాలకు వెళ్లాలన్న బాగా సమయం అవుతుందని చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఎం కమిటీ సభ్యులు ఎస్.కె.పీరు సాహెబ్, బాల కోటయ్య వెంకటేశ్వరరావు కె.ఓంకార్, ఏ.రత్నకుమారి, ఎస్.అప్పన్న కె.రంగస్వామి శ్యామ్ కుమార్‌రవి మహేష్ రూబెన్ కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి - వత్సవాయి : ఎన్నికల్లో బిజెపి బలపరచిన టిడిపి అభ్యర్థిని, వైసిపి అభ్యర్థిని ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఇండియా వేదిక ఎమ్మెల్యే అభ్యర్థి కర్నాటి అప్పారావు విజయవాడ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి వల్లూరి భార్గవ్‌ను గెలిపించాలని అన్నారు. మంగళవారం పెనుగంచిప్రోలు మండలంలోని లింగగూడెం, కొనకంచి, బండిపాలెం, గుండెబోయినపాలెం, పోచంపల్లి గౌరవరం తొర్ర గుంటపాలెం తిరుమలగిరి, చిల్లకల్లు తదితర గ్రామాల్లో ప్రచార యాత్ర కార్యక్రమం చేపట్టారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.2 లక్షలు రైతు రుణమాఫీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి ఒక మహిళకు నెలకు రూ.8,333 లు బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మరలా దేశ ఆర్థిక అభివృద్ధి చెందుతుందని ప్రాజెక్టులు పూర్తవుతాయని అన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. సిపిఎం మండల కార్యదర్శి డి.నాగేశ్వరరావు, సిపిఐ సెక్రటరీ శివాజీ, జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచి ప్రోలు మండల అధ్యక్షులు ఎర్ర కుమారస్వామి, బ్లాక్ వన్ అధ్యక్షులు సనే రామారావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షు లు అన్ని పాక వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వలస నేతలతో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : వలస నాయకుల నిర్లక్ష్యంతోనే కొండపల్లి మున్సిపాలిటీలో గత 15 ఏళ్లగా తాగునీటి సమస్య ఏర్పడిందని, కొండపల్లి మున్సిపాలిటీ ఇంటింటి కుళాయికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రూ.57 కోట్లు విడుదల చేసిన స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ నిర్లక్ష్యంతోనే సమస్య పరిష్కారం అవ్వలేదని కొండపల్లి మున్సిపాలిటీ వైఎస్‌ఆర్‌సిపి చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాస్ మండిపడ్డారు. సామాన్యుడు, స్థానికుడు సర్నాల తిరుపతిరావు గెలుపుతోనే కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని, ఆయనకు మద్దతుగా 26వ వార్డులో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పురా పథకాన్ని సైతం అప్పటి ఎమ్మెల్యే దేవినేని ఉమామహేశ్వరరావు నిర్వీర్యం చేశారని ఆయన అన్నారు.

ఎన్నికల ప్రచారంలో 26వ డివిజన్ కౌన్సిలర్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని) విజయాన్ని కాంక్షిస్తూ కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రామిక నగర్‌లో గుంజ శ్రీనివాసు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న ప్రభుత్వం ద్వారా జరిగిన మంచిని ప్రతి ఒక్కరికీ గుర్తు చేస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రతి ఒక్కరినీ కోరారు.

ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటాం

ప్రజాశక్తి - గంపలగూడెం : వినగడప గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ చిమట ఉమాదేవి వైసిపి నాయకులతో పర్యటించి ఓట్లు అభ్యర్థించారు. ఇప్పటివరకు గ్రామంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. వార్డుల్లో ఇచ్చిన మాటను ఎన్నికల అనంతరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రేపటి ఎన్నికల్లో వైసిపికి ఓటేసి అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేసి, వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎం.నాగమల్లేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు పెమ్మిరాజు ఆంజనేయులు, మండల వైసిపి యువత అధ్యక్షుడు కోటి బాబు, తదితరులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

మైలవరంలో వసంత ప్రచారం

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మంగళవారం మైలవరంలోని తోలుకోడు, వెదురు బీడం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రజా రాజధాని అమరావతి లోనే ఉండాలన్న పేదలకు ఇసుక ఉచితంగా రావాలన్న ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని, చంద్రబాబు పాలన అవసరాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు.

మరోసారి సహకరించండి : సామినేని

జగ్గయ్యపేట: 2019 ఎన్నికల్లో తనకు మద్దతిచ్చి విజయానికి కృషి చేసిన జగ్గయ్యపేట పట్టణ వ్యాపారస్తులు మరోసారి తనకు సహకరించాలని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను కోరారు. సోమవారం రాత్రి సామినేని ఉదయభాను, యువ నాయకులు వెంకటకృష్ణ ప్రసాద్ పట్టణంలోని పాతపేట గడ్డ, బంగారు కొట్ల సెంటర్, కన్యాకుమారి పాన్ షాప్ కూడలి, నెహ్రూ చౌక్ తదితర మార్గాల్లోని ప్రతి దుకాణానికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు.

శ్రీరామ్ రాజగోపాల్ విజయాన్ని కోరుతూ ప్రచారం

జగ్గయ్యపేట: పట్టణంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అభ్యర్థి కేసినేని శివనాథ్ జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరామ్ రాజగోపాల్ విజయాన్ని కాంక్షిస్తూ మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సుబ్బారావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటం ఆయనకే సాధ్యమని సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు.



60వ డివిజన్‌లో సిపిఎం సెంట్రల్ అభ్యర్థి సిహెచ్.బాబూరావు గెలుపునకు ప్రచారం చేస్తున్న దృశ్యం



వత్సవాయిలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం



జగ్గయ్యపేటలో సామినేని ఉదయభాను ప్రచారం

టిడిపితో యువతకు అవకాశాలు

జగ్గయ్యపేట : రాష్ట్రంలో ఎప్పటికైనా యువత భవితకు అవకాశాలు కల్పించేది టిడిపి మాత్రమే అని, టిడిపి, జనసేన, బిజెపిల నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సతీమణి శ్రీరాం శ్రీదేవి అమ్మాజీ అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని ధర్మవరంప్పాడు తండా గ్రామం రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ కుమార్ రాజా స్వామి నగర్‌లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి మహిళా కుటుంబ సభ్యులతో కలిసి శ్రీరాం తాతయ్య సతీమణి శ్రీరాం శ్రీదేవి, శ్రీరాం చిన్నబాబు సతీమణి శ్రీరాం శ్రీవల్లి, శ్రీరాం సుబ్బారావు కుమార్తె వినీత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాలనీలో ప్రతి ఇంటింటికి వెళ్లి టిడిపి ప్రకటించిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఈ నెల మే 13న జరిగే ఎన్నికల్లో మన ఎంపి అభ్యర్థిగా కేశినేని శివనాథ్ చిన్నికి, మన జగ్గయ్యపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీరాం రాజగోపాల్ తాతయ్యకి మీ అమూల్యమైన రెండు ఓట్లను సైకిల్ గుర్తుకు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రజల హృదయాల్లో జగన్‌కు సుస్థిర స్థానం

జగ్గయ్యపేట : మోసపూరిత హామీలు, అబద్ధాలతో గద్దెనెక్కేందుకు కుతంత్రాలు చేస్తున్న చంద్రబాబు, జనసేనకు ఈ ఎన్నికల్లో ఓటమి ఖాయమని ప్రభుత్వవిప్, సామినేని ఉదయభాను అన్నారు. పట్టణం, మార్కండేయ బజారు, బంగారు పేట, చెరువు బజార్ తదితర ప్రాంతాలలో ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - భవానీపురం : వాసవి వనిత విద్యాధరపురం క్లబ్ వారి ఆధ్వర్యంలో తిరుపతి సురేష్ సహకారంతో భవానీపురం 42వ డివిజన్ ట్రెండ్స్ దగ్గర పాదచారులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు లలిత కుమారి, కామాక్షి దేవి, స్రవంతి, వెంకట రామ సుబ్బారావు, శ్రావణి, అనిల్ కుమార్, నాగరాజ్, లోచెన్, స్థానిక జనసేన నాయకులు షాహిద్ ఆదిత్య రెడ్డి, అశోక్ కుమార్, కానాల వినోద్ కుమార్, వెంకట్రావు,తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాది అత్తునూరు ప్రభాకరరెడ్డి వితరణతో మంగళవారం కక్షిదారులకు, న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాకదాని లక్ష్మీనారాయణ, సీనియర్ న్యాయవాదులు అత్తు లూరి ప్రభాకర్ రెడ్డి, నాళ్ల వెంకట సత్యనారాయణ, చింతల వెంకటరెడ్డి, రాజవరపు శ్రీనివాసరావు, నాగ బండి రామకృష్ణ, శివ సాయి స్వచ్ఛంద సంస్థ సభ్యులు శ్రీనివాసరావు, నల్లగట్ల రవిపాల్గొన్నారు.

మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి - తిరువూరు : తెలంగాణకు చెందిన 140 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో తిరువూరు సిఐ అశోక్ తెలిపారు. గంపలగూడెం మండలం, కనుమూరు గ్రామంలో విస్తృతంగా నాటు సారాయి, మద్యం బెల్టు దుకాణాలపై దాడులు చేసి బొల్లి కొండ శ్రీనివాసరావు, షేక్ బాజీల నుండి 140 తెలంగాణా మద్యం సీసాలను రెండు బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇరువురిపై కేసు నమోదుచేసి తిరువూరు కోర్టులో హాజరుపర్చగా మెజిస్ట్రేట్ వారు రిమాండ్ విధించినట్లు సిఐ తెలిపారు.

వత్సవాయి : భారీగా మద్యం పట్టివేత, భారీగా మద్యం పట్టుకున్న సంఘటన మండలంలోని చోటు చేసుకుంది. ఓ ప్రైవేటు భవనం పక్కన 1190 బాటిల్స్ దాచి పెట్టినట్లు వత్సవాయి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు పరిసర ప్రాంతాల్లో వెతికి పట్టుకున్నారు. సుమారు లక్ష రూపాయల విలువ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఎక్సైజ్ పోలీసులు వత్సవాయి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సీసాలు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

జగ్గయ్యపేట: మండలంలోని గండ్రాయి గ్రామ ఎస్ సి కాలనీ, పాత ఎస్‌సి కాలనీలలో ప్రజలు చాలా కాలం నుండి నీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. గ్రామ పెద్దల ద్వారా విషయాన్ని గ్రామ వైసిపి నాయకులు మాడుగుల శ్రీనివాసరావు ద్వారా తెలుసుకున్న విజయ నరసింహారెడ్డి స్పందించి రెండు బోర్లు వేయించారు. అడిగిన వెంటనే స్పందించి కాలనీ ప్రజల నీటి కష్టాలను తీర్చినా మారెళ్ళ విజయ నరసింహారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

సిపిఐ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి కోటేశ్వరరావు మద్దతుగా స్కూటర్ ర్యాలీ



ర్యాలీలో నారాయణ, కోటేశ్వరరావు, తదితరులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : లౌకిక ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని కాపాడుకోవటానికి ఇండియా వేదిక అభ్యర్థులనే గెలిపించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ పిలుపునిచ్చారు. మోదీ పదేళ్ల పాలనలో రాజ్యాంగానికి విఘాతం ఏర్పడుతున్న పరిస్థితుల్లో కాంగ్రెస్, వామపక్షాలు ఇతర పార్టీలు కలిసి ఇండియా కూటమిగా ఏర్పాటైనట్లు చెప్పారు. ఇండియా కూటమి బలపర్చిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నిర్వహించిన స్కూటర్ ర్యాలీలో నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ, వైసీపీలో ఏ ఒక్కటీ అధికారం చేపట్టినా బీజేపీకి నష్టం లేదన్నారు. చంద్రబాబు, జగన్‌మోహన్‌రెడ్డి ఇద్దరిపై కేసులు ఉన్న కారణంగా వారు మోదీ చేతిలో కీలుబొమ్మలుగా మారుతారని చెప్పారు. అధికారం కోసం బీజేపీ ఎంతకైనా తెగిస్తుందన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా పోటీ చేసే అభ్యర్థులు ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించటం సహజం అన్నారు. అయితే పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ఎన్డీఏ అభ్యర్థి కులాల వారీగా, మతాల వారీగా ఏసీ కళ్యాణ మంటపాలకు పిలిపించి ఓట్లు అడగటాన్ని ప్రజలు గర్హిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఆలోచించి సీపీఐ తరుపున పోటీ చేస్తున్న తనకు 'కంకి – కొడవలి' గుర్తుపై విజయవాడ పార్లమెంటు నియోజకవర్గానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి వల్లూరు భార్గవ్‌కు 'హస్తం' గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ ఇక్కడ జరిగే ఎన్నికలు ధన బలానికి, జన బలానికి మధ్య జరుగుతున్న పోటీ అన్నారు. ర్యాలీ ముగింపు సభలో పశ్చిమ నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ దోనేపూడి శంకర్ మాట్లాడుతూ మైనార్టీల హక్కుల రక్షణ కోసం ఇండియా కూటమి అభ్యర్థులు చట్టసభల్లో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ర్యాలీ భవానీపురం దర్గా సెంటర్ వద్ద ప్రారంభమైన స్వాతి థియేటర్, ఊర్మిళా నగర్, ఆర్టీసీ వర్క్‌షాపు, కుమ్మరిపాలెం సెంటర్, పెజ్జోనిపేట, పూర్ణానందపేట మీదుగా కరుణా హోటల్ సెంటర్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అక్కినేని వనజ, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, సీపీఎం నాయకులు బోయ సత్యబాబు, సీపీఐ విజయవాడ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు కేవీ భాస్కరరావు, తాడి పైడియ్య, మూలి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

55వ డివిజన్‌లో ఆసిఫ్ ప్రచారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఎన్నికల ప్రచారం భాగంగా మంగళవారం 55వ డివిజన్ కార్పొరేటర్ శీరంశెట్టి పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో ఎర్రకట్ట కొండ ప్రాంతంలో వైసీపీ అభ్యర్థి షేక్ ఆసిఫ్ ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమం అభివద్ధి వివరిస్తూ జరగబోవు ఎన్నికల్లో పెత్తందారుడికి సామాన్యుడికి జరగబోవు సంగ్రామంలో జగన్మోహన్ రెడ్డి సైన్యములో ఒకడైన షేక్ ఆసిఫ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జముల పూర్ణమ్మ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



ప్రచారంలో ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు

ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు ప్రచారం

ప్రజాశక్తి- నందిగామ : ఎన్నికలలో ప్రచారంలో భాగంగా విభరింతల పాడు, పోపూరు గ్రామాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ నందిగామ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న మేనిఫెస్టోకే ప్రజల విశ్వసనీయత ఉందన్నారు. చంద్రబాబు బూటకపు మాటలను ప్రజలు నమ్మరన్నారు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీల సభ్యుల ఇళ్ల చుట్టూ మీరు తిరిగారా అని ప్రశ్నించారు. ఫ్యాను గుర్తుకు ఓటెయ్యండి జగనన్‌ను గెలిపించండి మరొకసారి సుపరిపాలనను కొనసాగించండి అంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

తంగిరాల సౌమ్య ప్రచారం

ప్రజాశక్తి - నందిగామ : టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. నందిగామ పట్టణం 13,14 వార్డుల్లో తంగిరాల సౌమ్యకు ప్రజలు స్వాగతం పలికారు. చేరుతున్నారు. నియోజకవర్గంలోలో అభివద్ధి జరగాలంటే టీడీపీతోనే సాధ్యమని అన్నారు.



ప్రచారంలో తంగిరాల సౌమ్య

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి 1 జగ్గయ్యపేట: లారీ ఆటోను ఢీకొన్న ప్రమాదంలో ఒక మహిళ మతి చెందగా ఇరువురి గాయాలైన సంఘటన మంగళవారం పట్టణ సమీపంలోని బలుసుపాడు రోడ్ లోని ఇండియన్ గ్యాస్ సమీపంలో జరిగింది. బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం జగ్గయ్యపేట నుండి బూదవాడ వెళ్లే ఆటోను ఇండియన్ గ్యాస్ సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో బూదవాడ గ్రామానికి చెందిన గుగులోతు విజయ (35) మృతి చెందింది. ఆటోలో ఉన్న బూదవాడ గ్రామానికి చెందిన బాణావతి సక్క, బలుసుపాడు గ్రామానికి చెందిన కారుపాటి సుధారాణికి గాయాలయ్యాయి. గాయపడిన క్షతగాత్రులను జగ్గయ్యపేట ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కొరకు సక్కును విజయవాడ తరలించారు. విజయ మృతదేహాన్ని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతురాలి భర్త వీరన్న ఫిర్యాదు మేరకు చిల్లకల్లు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను రద్దు చేయాలి

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : దేశంలో ఇప్పటి వరకూ బిజెపి రాష్ట్రాలతో సహా ఏ రాష్ట్రమూ లాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలు చేయలేదని ప్రజల భూములు కబ్జా చేసేందుకే జగన్ రెడ్డి ప్రభుత్వం లాండ్ టైటిలింగ్ చట్టం తెచ్చిందని టిడిపి నాయకులు ఆరోపించారు. రాష్ట్రంలో లాండ్ టైట్లింగ్ చట్టం 2023 అక్టోబరు 31 నుంచే అమలులోకి వచ్చినట్టు వైసిపి ప్రభుత్వం జీవో నెం 512ను తెచ్చింది. ఏపీ ల్యాండ్ అథారిటీని ఏర్పాటు చేసి దానికి చైర్‌పర్సన్, కమిషనర్, సభ్యులను నియమిస్తూ 2023 డిసెంబర్ 29న ఉత్తుర్వులిచ్చారు. ఈ భూభక్ష చట్టంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. దీనిని వెంటనే రద్దు చేయాలని మచిలీపట్నం తహాశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఇలియాస్ భాషా, పిప్పల్ల కాంతారావు,దేవరపల్లి అనిత,సమతా కీర్తి,అన్నం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - గుడ్లవల్లేరు : మంగళవారం సాయంత్రం కురిసిన భారీ ఈదురు గాలులతో కూడిన భారీ వర్షానికి అనేక పెద్ద వృక్షాలు ప్రధాన రహదారులపై కూలిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దాదాపు గంటన్నర పాటు కురిసిన వర్షానికి విద్యుత్ తీగలు తెగిపోవడంతో దాదాపు 5 గంటల పాటు విద్యుత్తుకు అంతరాయం ఏర్పడింది. ఎలక్ట్రికల్ ఏఈ సుబ్బారెడ్డి సిబ్బందితో విద్యుత్తు వినియోగదారులకు అందించేందుకు తగు చర్యలు చేపట్టారు. విద్యుత్ అంతరాయంతో వినియోదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : ఆన్‌లైన్లో తగినన్ని దరఖాస్తులు అందనందున 1వ తరగతిలో ప్రవేశానికి అర్హతగల ఎస్‌టి అభ్యర్థుల నుండి ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎండి ఆసిఫ్ హుస్సేన్ తెలిపారు. దరఖాస్తుదారులు పి.ఎం కేంద్రీయ విద్యాలయ మచిలీపట్నం నుండి ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ ఫారాలను పొందాలని, మే 8 నుండి 15 వరకు దరఖాస్తులు సమర్పించాలని అన్నారు. జాబితా, అడ్మిషన్ల ప్రదర్శన మే 22 నుండి 27 మధ్య ఉంటుందన్నారు. కె వి ఎస్ అడ్మిషన్ మార్గదర్శకాలు 2024- 25 ప్రకారం అడ్మిషన్లు జరుగుతాయని ఈ అవకాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సంక్షేమ పథకాలను టిడిపి అడ్డుకుంటోంది : వైసిపి

ప్రజాశక్తి - గుడివాడ : పేదల శ్రేయస్సుకు సీఎం జగన్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే తెలుగుదేశం పార్టీ పదే పదే ఈసీకి ఫిర్యాదు చేసి వాటిని అడ్డుకుంటుందని వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు అన్నారు. గుడివాడ వైసిపి ఎన్నికల కార్యాలయంలో మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పేదలకు మేలు చేసే అనేక పథకాలకు నిధులు విడుదల చేయకూడదంటూ ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిందన్నారు. నవరత్న పథకాలను కొనసాగిస్తామని సీఎం జగన్ చెప్పి తన నిబద్ధతను నిరూపించుకున్నారన్నారు. తెల్ల పేపర్ మీద మాత్రమే ఓటరు స్లిప్పులు పంచాలని ఎన్నికల నిబంధనల్లో స్పష్టంగా ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న టిడిపి అభ్యర్థిని డిస్ క్వాలిఫై చేయాలన్నారు.

కుటుంబ సభ్యుల ప్రచారాలు

ప్రజాశక్తి - అవనిగడ్డ : అవనిగడ్డ వైసిపి అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు కుటుంబ సభ్యులు అవనిగడ్డ పంచాయతీ పరిధిలో నాగాయలంక మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు మంగళవారం పంచాయతీ పరిధిలోని తొమ్మిదవ వార్డు కొత్త ఎడ్ల లంక నేడేళ్ల పాలెం లాలో రమేష్ బాబు సతీమణి కెప్టెన్ లక్ష్మి వారి మేనల్లుడు డాక్టర్ గంగాధర్ రాయుడు ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఓట్ల అభ్యర్థించారు. ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావు అవనిగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ బాబును అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ ఎంపిటిసి సభ్యురాలు అవనిగడ్డ స్వర్ణకుమారి మండల కాప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నలుపుర్తి రమేష్, తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** టిడిపి, బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థులు వల్లభనేని బాలశౌరి, మండలి బుద్ధ ప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ బుద్ధ ప్రసాద్ కుటుంబ సభ్యులు మంగళవారం అవనిగడ్డ మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బుద్ధ ప్రసాద్ కుమార్తె ప్రభావతి, ఆయన సోదరుడు సత్య ప్రసాద్ కుమారుడు సాయి కూటమి నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి బందరు పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి అవనిగడ్డ జనసేన పార్టీ అభ్యర్థి బుద్ధ ప్రసాద్‌లను గాజు గ్లాసు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించవలసిందిగా కోరుతూ ఆ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు.

వైసిపి గెలుపునకు ప్రచారం

మిడిముక్కల : వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నవరత్నాల పేరుతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని ఎన్నారై కూచిభట్ల కిరణ్ అన్నారు. మంగళవారం పమిడిముక్కలు మండలంలోని వీరంకిలాకులులో వైసిపి గెలుపునకు ఇంటింటికి తిరిగి ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఒడి రైతు భరోసా జగనన్న కాలనీలో సచివాలయ వ్యవస్థ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని తెలిపారు. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ గడపగడప కార్యక్రమం ద్వారా అనేక అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు.

గ్రామం ఒకటే, పార్టీ ఒకటే... ఆఫీసులే మూడు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపాలెం గ్రామంలో టిడిపి తరుపున 3 పార్టీ ఆఫీసులు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఒకప్పటి కాంగ్రెస్ కంచు కోటను టిడిపి ఆవిర్భావం నుండి కష్టపడి టిడిపి అడ్డాగా మార్చి నడిపించిన వారు ఒక ఆఫీసు ఏర్పాటు చేశారు. ఈమధ్య పార్టీలోకి వచ్చి రాజకీయ చదరంగం ఆటలో తమ ఉనికిని కాపాడుకుంటూ వైసిపి నుండి తెదేపాకి వచ్చిన వర్గం మరో ఆఫీసు ఏర్పాటు చేశారు. ఈ రెండు వర్గాల మధ్య మండల టిడిపి నాయకులు సయోధ్య కుదర్చలేక 3వ ఆఫీసు తెరచి అక్కడి నుండి వ్యవహారాలు చక్కబెడుతున్నారు. మరొకవైపు పొత్తు ధర్మంలో భాగంగా జనసేన మద్దతును టిడిపి వర్గం స్వాగతిస్తూ కలుపుకు పోతుంటే, కొత్త వర్గం ఆధిపత్యం ప్రదర్శిస్తుంది. వీటి మధ్య ప్రస్తుతానికి జనసేన ప్రేక్షక పాత్ర వహిస్తుంది. మరోవైపు పూర్తిగా బలహీన పడిందనుకున్న వైసిపి బలం పుంజుకోడానికి ఎదురు చూస్తుంది. సయోధ్య కుదరని, ఆధిపత్యం చేజారిన టిడిపి నాయకులు వైసిపికి అనుకూలంగా చేస్తారేమోనని ఎదురు చూస్తున్నారు. ఏది ఏమైనా టిడిపిలో అంత:కలహాలు మాని ఇరు వర్గాలు జనసేన బలంను పూర్తి స్థాయిలో ఉపయోగించుకుంటే మండలంలోనే అత్యధిక మెజారిటీ ఇచ్చే గ్రామంగా నిలుస్తుందని లేదంటే టిడిపికి పెద్ద మైనస్‌గా మారే అవకాశం ఉందని గ్రామ ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

తొలగించని నేతల ఫొటోలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న దృష్ట్యా ప్రభుత్వ కార్యాలయాలపైన ప్రభుత్వ ఆస్తులపైన వివిధ రాజకీయ నేతల ఫొటోలను తొలగించాల్సి ఉండగా ఎన్నికల కమిషన్ ఆదేశాలను అధికారులు బేఖాతరు చేసినట్లు కనిపిస్తుంది. మూలపాడులో సోమవారం వైసిపి నిర్వహించిన ర్యాలీ సందర్భంగా ఏర్పాటు చేసిన భోజనాల వద్ద మంచినీటి ట్యాంక్‌పై ఉన్న ఫొటోలను తొలగించకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. కేవలం వైసిపి పంచాయతీలుగా ఉన్న గ్రామాల్లో మాత్రమే ఈ విధంగా దర్శన మిస్తుండటంతో సాక్షాత్తు ఎన్నికల కమిషన్ ఆదేశాలను కూడా తుంగలో తొక్కారా అంటూ ప్రజలు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు.

ఎఐ, డేటా సైన్స్‌లో బిటెక్ కోర్సులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఈ విద్యా సంవత్సరం కోసం ఎన్ఐటీ విశ్వవిద్యాలయం అడ్మిషన్లను ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి ఎం.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్‌లో బిటెక్ ప్రోగ్రామ్‌నుప్రారంభించినట్లు తెలిపారు . సైబర్ సెక్యూరిటీలో బిటెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్‌లో బిటెక్ వంటి ప్రోగ్రామ్‌లకు ఇప్పుడు అడ్మిషన్‌లు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు 12వ తరగతి తర్వాత కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో బిటెక్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో బిటెక్, బయోటెక్నాలజీలో బిటెక్, మూడు సంవత్సరాల బిబిఎ, నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ ఇన్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ ప్రోగ్రామ్‌లను కూడా అందిస్తున్నామని అన్నారు. విశ్వవిద్యాలయం అడ్మిషన్స్ 2024 ఓపెన్ హౌస్‌ని విజయవాడలో ఇటీవల విజయవంతంగా జరుపుకుందన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం లోని కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో పోలింగ్ కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లను మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు నరేందర్ సింగ్ బాలి మంగళవారం పరిశీలించారు. పరిశీలనలో భాగంగా పోలింగ్ స్టేషన్ల లోని విద్యుత్తు, ఫ్యాన్లు, తాగు నీరు, మరుగు దొడ్లు, షామియానా వసతులను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకో వాలని బిఎల్‌ఒలను ఆదేశించారు. కొండపల్లి మున్సి పాలిటీ కమిషనర్, ఎఆర్ఒ శంకర్ నాయిక్‌ని అధిక శాతం పోలింగ్ జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



చల్లబడిన వాతావరణం

పలు ప్రాంతాల్లో చిరుజల్లులు కొన్నిచోట్ల పిడుగుల ప్రభావం

పజాశక్తి - వీరులపాడు : మండల పరిధిలోనే పలు గ్రామాల్లో మంగళవారం ఉరుములతో ఈదురుగాలులు వ్యాపించి భారీ వృక్షాలు నేలకొరిగాయి. జుజ్జూరు గ్రామంలో ఉరుములతో పాటు ఈదురుగాళ్లు ఉండటంతో పలు పేదల ఇల్లు రేకులు గాలికి ఎగిరి పడిపోయాయి. పిడుగు పడటంతో ఇదే గ్రామానికి చెందిన షేక్ అనీఫా జానీ ఇంటి భవనంపై స్లాబ్ చెక్కలు ఊడిపడి ఉండటంతో ఆ కుటుంబం ఒక్కసారి ఉలిక్కిపడి ఆందోళన గురయ్యింది. మండలంలో పలు గ్రామాల్లో ఇదే పరిస్థితి కొనసాగింది. మోస్తరు నుండి భారీ వర్షం కురిసింది. వాతావరణం ఒక్కసారి చల్లబడింది. వేసవికాలంలో ఒక్క పూత ఎర్రటి ఎండలు ఒక్కసారిగా వాతావరణ వచ్చిన మార్పుగా చల్లని గాలి వీచడంతో వృద్ధులు పిల్లలు ఉల్లాసంగా వర్షాన్ని ఆస్వాదించారు. ఈ భారీగా ఈదురుగాలి రావడంతో అల్లూరు చౌటుపల్లి చట్టనవరం రోడ్ల రాకపోకల కాంతారావు ఏర్పడింది.

రెడ్డిగూడెంలో ఈదురు గాలులతో వర్షం

రెడ్డిగూడెం : మంగళవారం సాయంత్రం రెడ్డిగూడెం మండలంలో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఈ గాలులు, వర్షం కారణంగా పలుచోట్ల చెట్లు విరిగి పడ్డాయి. ఎండి వేడి, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు ఈ వానరాకతో చల్లగా సేదదీరారు.

సేద తీరిన ప్రజలు

మైలవరం : నిన్న మొన్నటివరకు విపరీతమైన ఎండలు, వడగాలులతో అల్లాడిన ప్రజలు మంగళవారం చిరుజల్లులు పడటంతో సేద తీరారు. ఉదయం నుండి ఎండలతో పాటు ఉక్కపోతతో పాటు వేడి గాలులు వీచడంతో ప్రజలు అల్లాడిపోయారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి ఆకాశం ఒకసారిగా మేఘావృతమై చల్లని గాలులు వీచాయి. చిరుజల్లులు పడటంతో వాతావరణం చల్లబడింది. దీంతో స్థానిక ప్రజలు ఎండ వేడిమి నుండి ఉపశమనం పొందారు.

వేసవి తాపానికి కాస్త ఉపశమనం

కంచికచర్ల : గడచిన కొద్దిరోజులుగా ఎండ తీవ్రతకు ఉక్కిరిబిక్కిరైన ప్రజలకు కాస్త ఉపశమనం పొందారు. వంద సంవత్సరాల తర్వాత మళ్లీ ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేని విధంగా ఎండ తీవ్రత పెరిగింది. రెండు రోజుల క్రితం పగటిపూట ఎండ తీవ్రత 47 డిగ్రీలు దాటింది. దీంతో జనం అల్లాడిపోయారు. ఈ క్రమంలో మంగళవారం కంచికచర్లలో ఉదయం నుండి మొబ్బు తెప్పలు అడ్డపడటంతో కొద్దిగా ఎండ తీవ్రత తగ్గింది. సాయంత్రం ఒక్కసారిగా ఈదరు గాలులు వేశాయి. ఈదురు గాలులకు వీధులన్నీ చెత్తా చెదారం, దుమ్ము ధూళి లేచింది. కొద్ది సేపటికి వాతావరణం చల్లబడి, ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో ఎండ తీవ్రత, ఉక్కపోతకు ఉక్కిరిబిక్కిరైన జనం కాస్త ఉపశమనం పొందారు. మరో రెండు రోజులు వాతావరణంలో మార్పుల వలన అక్కడక్కడా వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోహిణి కార్తెకు ముందే చిరుజల్లులు కురిస్తే రోహిణి కార్తెలో వేడి, ఉక్కపోత తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.



వీరులపాడులో ఊడి పడిన శ్లాబ్ పెచ్చులు



తిరువూరులో ...

విద్యుత్‌కు అంతరాయం

తిరువూరు : మంగళవారం మధ్యాహ్నం రెండున్నర గంట సమయంలో హఠాత్తుగా వాతావరణంలో సంభవించిన మార్పుతో తిరువూరు, ఏ కొండూరు మండలల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో నెలరోజుల నుండి ఎండ తీవ్రతకు అల్లాడుతున్న ప్రజలకు వాతావరణ ఒక్కసారిగా చల్లబడింది. సుమారు రెండు గంటల పాటు ఈదురు గాలులు, భీకరమైన ఉరుముల ధాటికి ప్రజలు ఇళ్లలోంచి బయటకు రావడానికి భయపడ్డారు. కొన్ని గ్రామాల్లో ఒనిగళ్ళ వాన కూడా కురిసింది. పాత తిరువూరు బోయ బజారులో గోధుమ బ్రహ్మయ్య ఇంటి డాబాపై పిడుగు పడటంతో మెట్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. సుగాలి కాలనీలో షేక్ గపార్ ఇంటిపై పడిన పిడుగుపాటుకు కరెంటు వైర్ కాలిపోవటం, ఫ్రిజ్‌లు, ఏసీ కాలిపోయాయి. 33 కెవి విద్యుత్ లైన్‌పై అక్కడక్కడ పిడుగు ప్రభావం పడటంతో రెండు గంటలు మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి రాత్రి 7 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది.



రెడ్డిగూడెం హైస్కూల్ దగ్గర రహదారిపై విరిగి పడిన చెట్టు

కాలుష్యంతో తల్లడిల్లుతున్న కొండపల్లి

ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలో చల్లని గాలులతో ఒక మోస్తరు జల్లులు కురవడంతో స్థానిక ప్రజలు చల్లదనంతో సేద తీరుతున్నారు. మరోపక్క వేసిన గాలులతో విటిపిఎస్ నుంచి విడుదలైన బూడిదతో కొండపల్లి ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాలు నిండిపోయాయి. కొండపల్లి కొండలు సైతం బూడిద వర్షంలో మునిగిపోవడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజు బూడిద వర్షం కురుస్తున్నప్పటికీ మంగళవారం వీచిన గాలులతో భారీ ఎత్తున బూడిద ఇబ్రహీంపట్నం కొండపల్లి ప్రాంతాలను చుట్టివేసింది.

కౌంటింగ్, స్ట్రాంగ్ రూముల పరిశీలన



సూచనలు చేస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జిల్లాలోని ఏడు నియోజకవర్గాలు, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఇబ్రహీంపట్నం జూపూడిలోని నోవా, నిమ్రా కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలోని కౌంటింగ్, స్ట్రాంగ్ రూములను మంగళవారం కలెక్టర్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్, మైలవరం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి డా.పి.సంపత్ కుమార్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి పరిశీలించారు. ఈ నెల 13వ తేది పోలింగ్ అనంతరం ఈవీఎంలను నోవా, నిమ్రా ఇంజనీరింగ్ కళాశాల భవనాలలో భద్రపరచనున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు సాంగ్ రూముల వద్ద భద్రత తదితర చర్యలు చేపట్టాలని తెలిపారు. పోలింగ్ కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లే రూట్ మ్యాప్, భద్రత ఏర్పాట్లపై కూలంకషంగా చర్చించి పలు సూచనలు చేశారు. ఇవిఎం స్ట్రాంగ్ రూముల భద్రత పటిష్టంగా ఉండాలని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో నిరంతర నిఘా ఉంచాలన్నారు. కౌంటింగ్ హాల్ లో ఓట్ల లెక్కింపుకు అనువైన సౌకర్యాలను పరిశీలించి స్ట్రాంగ్ రూముల పక్కనే ఓట్ల లెక్కింపు కేంద్రం ఉండేటట్లు చూడాలన్నారు. లెక్కింపు టేబుల్స్, పోలింగ్ ఏజెంట్ లు వచ్చే మార్గం చుట్టూ పక్కల శాంతి భద్రతల చర్యలను పరిశీలించారు.

అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్‌ల వద్ద తనిఖీ

జగ్గయ్యపేట: జిల్లాలోని అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టుల వద్ద అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ గట్టి నిఘా ఉంచాలని విజయవాడ పార్లమెంటరీ నియోజవర్గ వ్యయ పరిశీలకులు వి.జస్టిన్ అన్నారు. విజయవాడ పార్లమెంటరీ నియోజవర్గ వ్యయ పరిశీలకులు వి జస్టిన్ మంగళవారం నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా సరిహద్దు జొన్నలగడ్డ, చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని గంద్రాయి, వత్సవాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని వత్సవాయి ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్ట్ లను ఆకస్మికంగా పరిశీలించారు. చెక్ పోస్ట్ వద్ద అధికారులు నమోదు చేస్తున్న రికార్డులు, వాహనాల తనిఖీ తదితర ప్రక్రియను పరిశీలించారు. చెక్ పోస్టుల వద్ద అధికారులు మరింత అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణంగా పరిశీలించాలన్నారు.



చెక్‌పోస్టు వద్ద రికార్డులు తనిఖీ చేస్తున్న జస్టిన్

బిసిలంతా ఏకం కావాలి : ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు

ప్రజాశక్తి - గంపలగూడెం : జిల్లా వ్యాప్తంగా ఉన్న బిసి కులస్తులందరూ ఏకం కావాలని ఎన్టీఆర్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పోతురాజు (ఆంజనేయులు) అంజిబాబు కోరారు. మంగళవారం అంజిబాబు ఒక సందర్భంలో ఆసక్తికరమైన మాటలు వెల్లడించారు. దశాబ్దాల కాలంగా బిసిలు రాజకీయంగా వెనకబడి ఉన్నారని గుర్తు చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బీసీలకు రాజకీయంగా, పెద్దపీట వేసి వేసినట్లు చెప్పారు. బీసీ జాతీయ నాయకులు ఆర్ కష్ణయ్య, రాష్ట్ర నాయకులు ఎన్ మారేసు, బేబీ రాణి ల నాయకత్వంలో బీసీలంతా ఏకం కావాలన్నారు. జరగనున్న సాధారణ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి అనేకచోట్ల బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించడం పట్ల అంజిబాబు జగన్మోహన్ రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో విద్య–వైద్యానికి బ్రహ్మాండమైనటువంటి అవకాశం కల్పించి, దేశంలోనే అగ్ర స్థానంలో నిలిపినట్లు చెప్పారు. ఎన్టీఆర్ జిల్లాలో రేపటి సాధారణ ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను బలపరచాలనీ, పిలుపునిచ్చారు.రాష్ట్రంలో 139 బీసీ కులాలు ఉన్నట్లు చెప్పారు. అందులో భాగంగా మైలవరం నియోజకవర్గంలో సార్నాల తిరుపతిరావు (నీరుపేద) ప్రముఖ ధనవంతుడు వసంత కృష్ణ ప్రసాద్‌పై పోటీ చేస్తున్నారని, అటువంటి తిరుపతిరావుకు బీసీ కులాలన్నీ అండగా ఉండాలని అంజిబాబు పిలుపునిచ్చారు.

